


# విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 05-09-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 40 సంచిక : 354 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి

## తక్షణ వైద్య సేవలు

సుప్రీం కోర్టు ఆదేశాలు, మోటారు వాహన చట్టం సెక్షన్ 132 ప్రకారం శిక్షార్హులు

జాతీయ రహదారిలోని ఆసుపత్రుల్లో ట్రామా కేర్ యూనిట్లుతప్పని సరి

జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్




విశాఖపట్నంః రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి తక్షణ వైద్య సేవలు అందజేయాల్సిన బాధ్యత ప్రభుత్వ ఆసుపత్రులతో ప్రైవేట్ ఆసుపత్రులపై కూడా ఉందని, నిరాకరిస్తే సుప్రీం కోర్టు ఆదేశాలు, మోటారు వాహన చట్టం సెక్షన్ 132 ప్రకారం శిక్షార్హులని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. సోమవారం ప్రాంతీయ నేత్ర వైద్య శాలలో జాతీయ రహదారి వెంటనున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యాధికారులతో ఆయన సమావేశమై రహదారి భద్రత - ట్రామా కేర్ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 16వ జాతీయ రహదారి జిల్లాలో పాయకరావుపేటతో మొదలై తగరపువలస వద్ద ముగుస్తుందన్నారు. ఈ రహదారిలో ఉన్న అన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో కూడా ట్రామా కేర్ యూనిట్లను తప్పని సరిగా ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి తక్షణమే ప్రథమ చికిత్స అందజేయాల్సి ఉందన్నారు. కొన్ని ప్రైవేటు ఆసుపత్రులలో యాక్సిడెంట్ కేసులు ముట్టుకుంటే మనకేమౌతందో అనే భయంతో క్షతగాత్రులకు సరియైన చికిత్స చేయకపోవడంతో కొన్ని సందర్భాలలో వారు ప్రాణాలను సైతం కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. అటువంటి వారికి ప్రథమ చికిత్సను అందజేసి వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే తరువాయి 2లో

## 'కాపు' హామీలను విస్మరిస్తున్నారెందుకు?

### చంద్రబాబుపై ముద్రగడ ఫైర్



అమరావతి: ప్రత్యేక హోదా ఎలాంటి హామీనో.. కాపులను బీసీల్లో చేర్చడం కూడా అలాంటి వాగ్దానమేనని కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం అన్నారు. సోమ వారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాపులకు రిజర్వేషన్ కల్పిస్తామని సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. తమ ఉద్యమాన్ని మూసేయాలని సీఎం చెప్పిస్తున్నారంటూ.. మాది అమ్ముడుపోయే జాతా? అణాకు ఆరుగురు కాపులు అమ్ముడుపోతున్నారా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దిగజారిన మాటలు మాట్లాడుతున్నారని ముద్రగడ మండిపడ్డారు. '2004 నుంచి 2014 వరకు దాదాపు 40 ఉప ఎన్నికలు జరిగితే ఏ ఎన్నికల్లోనూ టీడీపీ గెలువలేదు. చాలాచోట్ల డిపాజిట్లు కూడా రాలేదు. అంతమాత్రాన టీడీపీని మూసేశారా' అని ఆయన ప్రశ్నించారు. ఇప్పుడు కూడా అక్రమ పద్ధతుల్లో టీడీపీ గెలిచిందని ముద్రగడ విమర్శించారు. గాలి టీడీపీ వైపే ఉందని ముఖ్యమంత్రి అంటున్నారు.. మరి వాతావరణం మీకు అనుకూలంగా ఉందని భావిస్తే.. ముందస్తు ఎన్నికలకు సిద్ధపడండి.. అని ఆయన సూచించారు. తెలంగాణ ఉద్యమంలో టీఆర్ఎస్ శాసనసభ్యులు, ఎంపీలు రాజీనామా చేశారని, రాజీనామాలు చేశాక తిరిగి అన్నిచోట్లా గెలుపొందలేదని, అయినా ఇచ్చిన హామీ ప్రకారం సోనియాగాంధీ తెలంగాణ తరువాయి 2లో

## దుడుకుతనం తగ్గలేదు

- వద్దని వారించిన వరుస క్షిపణి ప్రయోగాలు
- ప్రపంచదేశాల తీవ్ర వ్యతిరేకత
- తోక తొక్కిన త్రాచులా ట్రంప్
- ఉత్తర కొరియాను నాశనం చేద్దాం
- ఒక్కటైన జపాన్, రష్యా, చైనా!



బీజింగ్: ఉత్తర కొరియా దుడుకుతనం ఏమాత్రం తగ్గడం లేదు. కొద్ది రోజులుగా వరస క్షిపణి పరీక్షలు నిర్వహిస్తూ ప్రపంచ దేశాల నుంచి తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకుంటోంది. హైడ్రోజన్ బాంబును రూపొందించినట్లు ప్రకటించడమే కాక ఆ వెంటనే ఆరోసారి క్షిపణి పరీక్షలు నిర్వహించడంతో యావత్ ప్రపంచం షాక్ కు గురైంది. ఉత్తర కొరియా దురుసు చర్యలను ప్రపంచ దేశాలు ముక్త కంఠంతో ఖండించాయి. ఉత్తం ´కొరియా చర్య అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌లో భూకంపం తెప్పించింది. ఆయన తోక తొక్కిన త్రాచులా లేచారు. తన ట్విట్టర్ ఖాతాలో ట్రంప్ ఉత్తర కొరియాపై అగ్గిమీద గుగ్గిలమయ్యారు. మరోవైపు చైనా, రష్యాలు కూడా ఉత్తరకొరియా విషయంలో ఒక్కటైనట్లు, ఇక మీదట ఆ దేశంతో వ్యూహాత్మకంగా వ్యహరించాలనే ఒప్పందానికి వచ్చినట్లు తరువాయి 2లో


## ఆది పూజ్యో గణాధిపా..

### ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకున్న ఉపరాష్ట్రపతి



హైదరాబాద్: ఖైరతాబాద్ మహాగణపతిని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు దర్శించున్నారు. గణేశ్ సమితీ సభ్యులు, స్థానిక నాయకులు, అధికారులు వెంకయ్యకు ఘన స్వాగతం పలికారు. మాజీ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ, తరువాయి 2లో

### గాంధీ అసుపత్రిలో చేరిన గవర్నర్ నరసింహన్



సికింద్రాబాద్: తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్ సోమవారం గాంధీ ఆసుపత్రి లో చేరారు. సర్జరీ కోసం ఆయన గాంధీ ఆసుపత్రికి వెళ్లారు. గవర్నర్ కుడికాలుకు ఉన్న ఆనెకు సర్జరీ చేయనున్నారు డాక్టర్లు.

### పాదయాత్ర చేసితీరుతా



అమరావతి: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన తనయుడు, తరువాయి 2లో

## ర్యాగింగ్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలి

### ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవు .. వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు




ఆంధ్ర విశ్వవిద్యాలయంః ర్యాగింగ్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలని వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ఉదయం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన 'ర్యాగింగ్ నిశేధం-అవగాహన సదస్సు'లో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ వర్సిటీలో ర్యాగింగ్‌కు సంబంధించిన చిన్న సంఘటనను సైతం ఉపేక్షించేది లేదన్నారు. ర్యాగింగ్ పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడకుండా క్రమశిక్షణతో మెలగాలన్నారు. వర్సిటీ అధ్యాపకులు విద్యార్థులకు అవసరమైన మార్గదర్శకం అందించడానికి ఎల్లవేళలా సిద్దంగా ఉంటారన్నారు.

వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ ర్యాగింగ్ చేయాలనే ఆలోచనలు ముందుగా మనం నిర్మూలించాలన్నారు. విద్యార్థులంతా సమానమనే భావన అందిరిలో పెంపొందించాలన్నారు. సీనియర్, జూనియర్ విద్యార్థులు సహృద్భావ వాతావరణంతో మెలగాలని సూచించారు.

ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాలలో నిరంతరం యాంటీ ర్యాగింగ్ కమిటీల సభ్యులు పర్యవేక్షణ జరుపుతున్నారన్నారు. కళాశాలలో ఎటువంటి ర్యాగింగ్ సంఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు.

విశ్రాంత న్యాయమూర్తి సువర్చల మాట్లాడుతూ విద్యతో సమానంగా విలువలను బోధించడం ఎంతో అవసరమన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడితే విద్యార్థి భవిష్యత్తు సమాధవుతుందన్నారు. అందమైన జీవితాన్ని నిర్మించుకునే దిశగా విద్యార్థులు పనిచేయాలన్నారు.

విశ్రాంత ఐజి చంద్రమౌళి మాట్లాడుతూ ర్యాగింగ్ తగ్గినా అక్కడక్కక దర్శనమిస్తోందన్నారు. పరిచయాలు పేరుతో ప్రారంభమై వికృతరూపాన్ని దాల్చుతోందన్నారు. మూడో పట్టణ సిఐ బి.వెంటక రావు మాట్లాడుతూ ఒక తప్పుచేస్తే విద్యార్థిపేరు ఎఫ్ఐఆర్‌లో నమోదు అవుతుందన్నారు. అక్కడితో విద్యార్థి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందనే విషయాన్ని గుర్తెరిగి నడచుకోవాలన్నారు. తరువాయి 2లో

## గుండెపోటుతో ఎంపీ మృతి..


### అహ్మద్ మరణం పార్టీకి తీరని లోటు తృణముల్ పార్టీ శ్రేణులు



న్యూఢిల్లీ: తృణముల్ కాంగ్రెస్ ఎంపీ సుల్తాన్ అహ్మద్ గుండెపోటుతో మృతి చెందారు. 64 ఏళ్ల వయసున్న అహ్మద్ గత కొన్ని రోజులుగా గుండె పోటు సమస్యతో బాధపడుతున్నారు. తరువాయి 2లో




### టేకిట్ ఈజీ



ఇలా పూజలు, సన్మానాలతో
పనులు జరగవు...
మీ పని కావాలంటే
ఏదైనా ప్యాకేజి బెటర్ !!



### మంత్రి పదవి

## ఆశించలేదు..

### ఎన్నో సమీకరణాలు ఉంటాయి

### రాలేదని నిరాశా లేదు : ఎంపీ హరిబాబు

విశాఖపట్నం: తాజా కేంద్రమంత్రివర్గ విస్తరణలో తనకు అవకాశం వస్తుందని తానేమీ ఆశించలేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, విశాఖ ఎంపీ కంభంపాటి హరిబాబు స్పష్టం చేశారు. పదవి రాలేదని తాను ఎలాంటి నిరాశ చెందలేదని ఆయన వ్యాఖ్యానించారు. అయితే కేంద్ర మంత్రివర్గ విస్తరణలో ఆయనకు మంత్రి పదవి లభిస్తుందని బీజేపీ వర్గాలు ఆశలు పెట్టుకున్నాయి. శనివారం రాత్రి హరిబాబు కుటుంబసమేతంగా ఢిల్లీ వెళ్లడంతో... ఆ పార్టీ శ్రేణులు సంబరపడ్డాయి. నగరానికి చెందిన కొంతమంది నాయకులు సైతం శనివారం రాత్రే తరువాయి 2లో

# రిటైల్ మేనేజ్‌మెంట్&ఐటీలో ఉచిత శిక్షణ

విశాఖపట్నం: కేంద్ర ప్రభుత్వం(యుజిసి) వారి ఆధ్వర్యంలో బివికె కళాశాలలో నడుస్తున్న దీన్ దయాళ్ ఉపాధ్యాయ(డిడియు) కౌశల్ కేంద్రం నిర్వహిస్తున్న 'రిటైల్ మేనేజ్‌మెంట్&ఐటి' కోర్సులో ప్రవేశాల కోసం ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి దరఖాస్తుల్ని ఆహ్వానిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ ప్రొ.విశ్వనాథ్ కందర్ప తెలియజేస్తున్నారు. ఈ శిక్షణ పూర్తిగా ఉచితం. ఈ డిప్లొమా శిక్షణా కాలం ఒక సంవత్సరం.

ఈ శిక్షణ విద్యా, పారిశ్రామిక రంగాలలోని అనుభవమున్న నిపుణులచే ఇవ్వబడుతుంది. ఈ శిక్షణ పారిశ్రామిక భాగస్వాముల సహకారంతో, నేటి పారిశ్రామిక వాతావరణానికి అనువుగా, ప్రమాణాలకు అనుగుణంగా వుంటుందని విశ్వనాథ్ తెలిపారు. శిక్షణ అనంతరం రిటైల్ (చిల్లర వర్తకం), ఐటి రంగంలో ఎంట్రిపెన్యువర్‌గా స్థిరపడాలనుకునే వారికి ఎంట్రిపెన్యువర్‌గా ఎలా ఎదగాలో, స్థిరపడాలో అనే విషయం కౌశల్ కేంద్రం మార్గదర్శనం చేస్తుంది. స్వంత యూనిట్ పెట్టుకునే వారికి బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తాయి అని ఆయన విశదీకరించారు.

ఈ కోర్సులో చేరటానికి వయో పరిమితి లేదు.ఈ శిక్షణ ప్రక్రియ అంతా యూనివర్శిటీ గ్రాంట్ కమిషన్ (యుజిసి) వారి పర్యవేక్షణలో జరుగుతుంది. ఈ రిటైల్ మేనేజ్‌మెంట్&ఐటి డిప్లమాలో చేరటానికి అభ్యర్థులు ఇంటర్ పాసై వుండాలి. అర్హత, ఆసక్తి కలవారు విశాఖపట్నం, ద్వారకానగర్‌లో ఉన్న బివికె కళాశాల ప్రాంగణంలో ఉన్న డిడియు కౌశల్ కేంద్రం కార్యాలయంలో నేరుగా సంప్రదించాలి.

ఫోన్ ద్వారా సంప్రదించాలను కునేవారు 91821941934, 9441256256 నెంబర్లను సంప్ర దించగలరు.

## 9న జాతీయ మెగా లోక్‌అదాలత్

యలమంచిలి రూరల్ : జాతీయ మెగా లోక్‌అదాలత్ కార్యక్రమాన్ని ఈ నెల 9న నిర్వహించనున్నట్లు యలమంచిలి మండల లీగల్ సెల్ ఆథారిటీ ప్రతినిధులు తెలిపారు. యలమంచిలి కోర్టు పరిధిలోని కక్షిదారులు, సివిల్ కేసుల్లోని వాదప్రతివాదులు హాజరై తమ కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చని సూచించారు. బ్యాంకులకు సంబంధించిన కేసులు కూడా పరిష్కరించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

# ఘనంగా అన్నసమారాధన

### అన్నసమారాధన ప్రారంభించిన ఎంపీపీ

అనకాపల్లి : మండలంలో పిసినిగాడ పంచాయితీ బిఆర్టీ కోలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, అన్నసమారాధన కార్యక్రమాన్ని, ఎంపిపి కొణతాల వెంకటసావిత్రి టిడిపి నాయకులు కొణతాల శ్రీనివాసరావు, ప్రారంభించారు. సుమారు 3వేల మందికి అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఎంపిటీసి మళ్ల సాయిలక్ష్మి, టిడిపి నాయకులు మళ్ల శ్రీను, బుద్ద సత్యనారాయణ, పెద్దిశెట్టి రమేష్, పెద్దిశెట్టి దుర్గ, ఆడారి శ్రీను, సిరసపల్లి మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## జీవీయంసీ 49వ వార్డులో

# ఘనంగా అన్నసమారాధన



సింథియా: జీవీయంసీ 49వ వార్డు ప్రకాశ్‌నగర్‌లో వినాయక సాయి కమిటీ ఆద్వర్యంలో వినాయక నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఘనంగా అన్న సమారాధన కార్యక్రామాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డు తెదేపా అధ్యక్షుడు మజ్జిసోమేష్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మక చింతన కల్గివండాలని అన్నారు. అప్పుడే మన శ్యాంతితో పాటు సంఘంలో మంచిగుర్తింపు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆడారి రమణబాబు, నాగరాజు, వియస్ కమిటీ ప్రతినిధులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# రత్నగిరిపై వేద పాఠశాల స్దితిగతులపై

### ధర్మకర్తల పాలకమండలి సభ్యులు ఆగ్రహం

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం సత్యగిరిపై నిర్మిస్తున్న వేద పాఠశాల నిర్మాణంపై ధర్మకర్తల మండలి సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవస్థానం ఛైర్మన్ ఐ.వి.రోహిత్ అధ్యక్షతన ఆదివారం జరిగిన ధర్మకర్తల మండలి సమావేశంలో సత్యగిరిపై నిర్మిస్తున్న వేద పాఠశాల నిర్మాణంపై తీవ్రస్థాయిలో చర్చ జరిగింది. కేవలం 30-40 మంది విద్యార్థులు కోసం రూ.10 కోట్లతో నిర్మాణాలు ఎందుకు చేస్తున్నారని, ఎటువంటి భద్రతా లేకుండా కొండ ప్రాంతంలో నిర్మాణాలు చేస్తే ఏదైనా ఇబ్బంది కలిగితే బాధ్యత ఎవరిదని సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమయంలో సభ్యులకు, అర్కిటెక్ట్‌కు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈ నిర్మాణం విషయంలో అంచనాలు పెంచుతూ దేవుని సొమ్ము వృథా చేస్తున్నారని, తక్షణం పనులు నిలపాలని, ఈ విషయమై దేవాదాయశాఖ ఉన్నతాధికారులతో చర్చించిన తర్వాత ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రథమ లక్ష్యంగా దేవస్థానం ధర్మకర్తల మండలిలో సభ్యులంతా చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు.

ఈ సమావేశంలో దేవస్థానం ఇన్‌ఛార్జి ఈవో ఈరంకి జగన్నాథరావు, సభ్యులు కందుల విశ్వేశ్వరరావు, మట్టే సత్యప్రసాద్, యడ్ల భేతాళుడు రావిపాటి సత్యనారాయణ, యనమల రాజేశ్వరరావు, అవసరాల వీర్రాజు, నున్న రామచంద్రరావు, సింగిలిదేవి సత్తిరాజు, రొబ్బి విజయశేఖర్, కొత్త వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



విశాలాక్షి నగర్ లో ఈరోజు జరిగిన సూర్యచంద్ర ప్లే స్కూల్లో బాలుడు మృతిపై స్కూలు యాజమాన్యం పై కఠినంగా చర్యలు తీసుకోవాలనిరోడ్డు పైబేటాయించిన స్థానికులు

# కళకళలాడుతున్న కళ్యాణపులోవ జలాశయం

రావికమతం: కళ్యాణపులోవ జలాశయం నీటితో కళకళలాడుతుంది. జలాశయం సామర్థ్యం 460 అడుగులు కాగా ప్రస్తుతం 451 అడుగులు నీరు ఉంది. ఈ ఏడాది నారుమడులు సమయంలో వర్షాలు సకాలంలో పడకపోవడంతో ఆగస్టు నెల 2వ తేదీన జలాశయ నీటిని విడుదల చేశారు. ప్రతీ రోజూ 25 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో జలాశయంలో నీరు తగ్గడంతో నీటిని నిలుపుదల చేశారు. తదనంతరం వర్షాలు జలాశయ పరివాహక ప్రాంతంలో వర్షాలు విస్తారంగా కురడంతో నీటి సామర్థ్యం పెరిగింది. ప్రస్తుతం ఏఎస్‌టి అడుగులు నీరు ఉందని వచ్చే మంగళవారం నీటి విడుదల చేస్తామని ఛైర్మన్ గర్రెడ్డి ఎర్రినాయుడు, జేఇ సత్యనారాయణలు తెలిపారు.

# వ్యవసాయ శాస్త్రవేత్తగా ఏబిఎం శిరీష

వేపాడ: మండల కేంద్రంలో మండల వ్యవసాయ అధికారిణిగా నిధులు నిర్వర్తిస్తున్న ఎబిఎం శిరీష తాజాగా వ్యవసాయ శాస్త్రవేత్తగా నియమితులయ్యారు. దీనిలో మండల వ్యవసాయ అధికారిణి ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఇక్కడ రైతాంగానికి అన్నివిధాల సేవలందించాల్సిన శిరీష ప్రతిభను గుర్తించిన ప్రభుత్వం విశాఖ జిల్లా, యలమంచిలి సమీపంలో గల కొక్కిరాపల్లి వ్యవసాయపరిశోధనా కేంద్రంలో శాస్త్రవేత్తగా నియమితులయ్యారు. వ్యవసాయశాఖా పట్టభద్రురాలైన శిరీష ఇక్కడ ఎ.ఒ.గా నియమితులు కాకముందు కూడా పశ్చిమ గోదావరి జిల్లా తనుకులోను, హైదరాబాదులో పనిచేసి ఇక్కడకు వచ్చారు. ఎ.ఒ.గా రైతులతో మమేకమై చక్కటి సేవలందించారని ఈమెను రైతులు అభినందిస్తున్నారు.

## గాయపడిన పవన్ అభిమానిని పరామర్శించిన పవన్ కళ్యాణ్ సేవా సమితి

రావులపాలెం: మండల పరిధి పొడగట్లపల్లి గ్రామంలో శనివారం సినీనటుడు, జనసేన అద్యక్ష్యులు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా జరిగిన ర్యాలీలో గాయపడి చికిత్స పొందుతున్న పొడగట్లపల్లి జిత్తుగపాడుకు చెందిన పవన్ కళ్యాణ్ అభిమాని పవన్‌ను, సోమవారం కొత్తపేట నియోజక వర్గ పవన్ కళ్యాణ్ సేవా సమితి అధ్యక్ష్యులు తోట మారేశ్వరరావు పరామర్శించారు.ఈ సంధర్భంగా గాయపడ్డ పవన్ కు చికిత్సనిమిత్తం అయ్యే ఖర్చును తామే భరించి, మెరుగైన వైద్యం చేయిస్తామని కుటుంబసభ్యులకు ఆయన తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కొప్పెల మల్లిబాబు, గంధ్రోతు దుర్గా సురేష్, అంబటి కిషోర్‌లు పాల్గొని పవన్ కుటుంబసభ్యులకు ఆర్ధిక సహాయాన్ని అందించారు. సామాన్యులకు, అభిమానులకు ఏకష్టం వచ్చినా తమ సేవా సమితి ద్వారా తమ వంతు సహాయక చర్యలు చేపడతామన్నారు.

# ఈ నెల 12 న సిఆర్‌సిలో సంఘం శరణం గచ్చామి నాటిక

రావులపాలెం: భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవితం కృషిని వివరించే సందేశాత్మక నృత్య నాటిక "సంఘం శరణం గచ్చామి" ఈ నెల 12 మంగళవారం సాయంత్రం 5 గంటలకు సిఆర్‌సి కళావేదిక నందు ప్రదర్శించబడునని కన్వీనర్ జ్యోతిబసు తెలిపారు. ఈ నాటిక వీక్షంచడానికి అంబేద్కర్ అనుచరులు, అభిమానులు, ఆహ్వాన కమిటీ సభ్యులు అందరూ హాజరు కావలసినదిగా ఆయన కోరారు.

# అసైన్డ్ భూమి కోల్పోయిన భాదితులకు

## జిరాయితీ భూమితో సమానంగా నష్ట పరిహారము ఇవ్వాలని కలెక్టర్ కు ఫిర్యాదు

అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం గ్రామంలో అసైన్డ్ రైతే ఓనరు భూ సేకరణ చట్టం క్రింద భూ యజమానిడిగా గుర్తుంపు.పట్టా దారులతో సమానంగా పరిహారము పునర్వాసము పొందే హక్కు కూడా అని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయంపై రెవిన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జేసి శర్మ జీవో నెం 259 జారీ చేసారు.అయితే ఈ జీవో ముఖ్య అంశాలు .

ప్రజా ప్రయోజనం పేరిట అసైన్డ్ భూములను తీసుకొంటే పట్టాదారులతో సమానంగా పరిహారము.

అసైన్డ్ రైతును కూడా భూ యజమానిగా గుర్తించాలి.

దీని వలన అసైన్డ్ రైతులకు నిర్దిష్టమైన పరిహారముతో పాటు నిర్వాహితులకు దక్కే ప్యాకేజీలు అందుతాయి. అంటే పునరావాసము పొందే హక్కు వారికి లభిస్తుంది.

ప్రభుత్వం ఇస్తున్న ప్యాకేజీ నచ్చకపోతే ఆ రైతు తనకు నమ్మకమైన పరిహారము డిమాండ్ చేసే హక్కు.

తాజా నిర్ణయం వలన ప్రభుత్వం కూడా అసైన్డ్ భూములను అడ్డు గోలుగా స్వాధీనం చేసుకోవడానికి వీలులేదు. అలాగే అసైన్డ్ రైతులకు రక్షణ ఉంటుంది.

పైన పేర్కొన బడిన తదితర అంశాలపై అన్నవరం గ్రామకాపురస్తులు ఇండుకపల్లి నూకరాజు మండల లీగల్ సర్వీస్ కమిటీ సభ్యునిగా సోమవారం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో ఉన్నటువంటి జాయింట్ కలెక్టర్ మల్లికార్జున అన్నెం గార్ని కలసి పోలవరం ఎడమ కాలువ నిమిత్తము శంఖవరం మండలం ఆరెంపూడి గ్రామంలో సర్వే నెం.29 లో ప్రభుత్వాలు 13.50 ఎకరాల భూమిని 4-6-2015న స్పెషల్ కలెక్టర్ పోలవరం ప్రాజెక్టు వారు మట్టిని డంపింగ్ యార్డు కోసం భూ సేకరణ చేసియున్నారు. ఈ అసైన్డ్ భూమి రైతుల పొలాలలో జీడి మామిడి మరియు మామిడి పలసాయం పొందేవారు.

పోలవరం ప్రాజెక్టు అధికారులు గత సంవత్సరంలో ప్రాజెక్టు అధికారులు ఆ ఫలసాయ చెట్లను నరికించి వేసినారు. దీనివల్ల మాకు వచ్చే పంట ఆదాయం పూర్తిగా కోల్పోయాము. ప్రస్తుతం ఎ.అన్నవరం గ్రామములోని వ్యవసాయ భూమి విలువ ఎకరం ఒక్కంటికి 10 లక్షలు ఉండగా 2013 భూసేకరణ చట్టము ప్రకారము భూమి విలువకు రెండు రెట్లు కలిపి ఎకరం ఒక్కంటికి 30 లక్షల చెల్లించాల్సి ఉండగా అధికారులు భూసేకరణ చట్టాన్ని అమలు చేయుటలేదు. ప్రభుత్వం పతిష్టాత్మకముగా జారీచేసిన జీవో నెం.259 పేద ప్రజల పాలిట వరంగా భావిస్తే ఈ జీవోను సైతం అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. కావున తక్షణమే జీవో నెం.259 ను అమలుచేసి ప్రస్తుత మార్కెట్ ధరకు 2013 భూసేకరణ చట్టాన్ని అమలుచేసి వెంటనే నష్ట పరిహారము అమలు చేయాలని ఎ.అన్నవరం పోలవరం నిర్వాసితులు ఇండుగపల్లి నూకరాజు, తాడి.సింహచలం, కటకం.ఈశ్వరరావు తదితరులు పాల్గొని మాకు తగిన న్యాయము చేయాలని కోరారు.

## మొదటి పేజీ తరువాయి

### దుడుకుతనం తగ్గలేదు

చైనా అధికార పత్రిక జున్హువా తెలిపింది. తాము అత్యంత శక్తివంతమైన హైడ్రోజన్ బాంబు అభివృద్ధి చేశామని ప్రకటించిన ఉత్తర కొరియా గంటల వ్యవధిలోనే ఆరోసారి అణు పరీక్షలు నిర్వహించి ప్రపంచాన్ని నివ్వెరపరిచింది. ఈ అణు పరీక్షల వల్ల ఉత్తర కొరియా సరిహద్దుల్లోని జపాన్, చైనా, దక్షిణ కొరియా ప్రాంతాల్లో భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ఇటీవల పరీక్షించిన ఖండాంతర క్షిపణి హాస్వాంగ్ 14 ద్వారా హైడ్రోజన్ బాంబును ప్రయోగిస్తామని, తమ దేశాధినేత అదేశాలతోనే దీన్ని రూపొందించామని ఉత్తర కొరియా సైన్యాధికారులను ఉటంకిస్తూ ఆ దేశ అధికార పత్రిక ఒక కథనాన్ని ప్రచురించడం తెలిసిందే. ఇప్పటికే ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్ వైఖరిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అగ్గిమీద గుగ్గిలమయ్యారు. ఉత్తర కొరియా చర్యలు, దాని నియంత కిమ్ మాటలు అమెరికాకు వ్యతిరేకంగా, ప్రమాదకరంగా మారుతున్నాయంటూ ట్రంప్ ట్విట్టర్ ద్వారా హోరెత్తించారు. ఉత్తరకొరియాను ఒక ధూర్త దేశంగా అభివర్ణించారు. ప్రపంచానికి ఆ దేశం ఒక పెనుముప్పుగా తయారైందన్నారు. ఆ దేశాన్ని బుజ్జగించడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని, వారికి అర్థమయ్యే భాష ఒకటేనని పరోక్షంగా యుద్ధ వ్యాఖ్యలు చేశారు. అమెరికా రక్షణ శాఖ కార్యదర్శి జిమ్ మ్యాటిస్ ఉత్తరకొరియాను సమూలంగా నాశనం చేయడానికి కూడా వెనుకాడబోమని పేర్కన్నారు.

### ఆది పూజ్యో గణాధిపా..

ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మహాగణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావన కలిగివుండాలి. ఏ కార్యక్రమమైనా విజయవంతం కావాలంటే గణపతిని కోరుకుంటాం. ఏ కార్యక్రమమైనా ఆటంకం లేకుండా కొనసాగాలంటే గణపతి ఆశీస్సులు ఉండాలి. భగవంతుని ఆశిస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నానని తెలిపారు.

### గుండెపోటుతో ఎంపీ మృతి..

సోమవారం ఉదయం ఆరోగ్యం క్షీణించడంతో ఆయన కుటుంబ సభ్యులు కలకత్తాలోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు కన్నీటిపర్యంతమయ్యారు. కాగా అహ్మద్ గతంలో కూడా గుండెకు సంబంధించిన శస్త్రచికిత్సలు చేయించుకున్నట్లు సమాచారం.

రాజకీయ జీవితం..

కాగా నారదా స్టింగ్ కేసులో గల 12మంది నిందితుల్లో ఎంపీ అహ్మద్ కూడా ఒకరు. 2014లో ఈ కేసు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసు జరుగుతున్న సమయంలో అహ్మద్ పర్యాటక శాఖ మంత్రిగా పనిచేశారు. అహ్మద్ ఉల్బెరియా నియోజకవర్గం నుంచి ఎంపీగా పోటీ చేసి గెలిచారు. అహ్మద్ తృణముల్ కాంగ్రెస్‌లో చేరకముందు 1987,1996లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేసి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. అహ్మద్ మరణం పార్టీకి తీరని లోటని తృణముల్ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ.. ఎంపీ అహ్మద్ మృతిపట్ల సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని సీఎం ట్వీట్ చేశారు. అహ్మద్ మృతిపట్ల పలువురు కాంగ్రెస్, తృణముల్ కాంగ్రెస్ నేతలు సంతాపం తెలిపారు.

### పాదయాత్ర చేసి తీరుతా

ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యానాలు ఆసక్తికరంగా మారాయి. అక్టోబర్ 27వ తేదీ నుంచి తను పాదయాత్ర చేపట్టనున్నట్టుగా జగన్ ప్రకటించారు. దీనికోసం వ్యక్తిగత హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలంటూ కోర్టుకు వెళ్లగా కోర్టు అందుకు నిరాకరించిన సంగతి తెలిసిందే. అయినా సరే తాను పాదయాత్ర చేపట్టి తీరుతానంటూ జగన్ తాజాగా ప్రకటించడం.. అటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో, ఇటు రాజకీయ పరిశీలకుల్లో చర్చనీయాంశంగా మారింది.

పాదయాత్రకు సంబంధించి ప్రణాళికలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ అధినేత కోర్టు నుంచి అనుమతి తీసుకొనబోయి భంగపడ్డారు. క్విడ్ ప్రో కో కేసుల్లో జగన్ ప్రతి శుక్రవారం కోర్టుకు హాజరు కావాల్సి ఉంటుంది. అయితే తను పాదయాత్ర చేపడుతున్నాను అని, కేసుల విచారణలో వ్యక్తిగత హాజరు విషయంలో తనకు మినహాయింపును ఇవ్వాలని ఇటీవల జగన్ కోర్టును కోరారు. సుదీర్ఘకాలానికి అనుమతిని ఇవ్వాలని జగన్ దాఖలు చేసిన పిటిషన్ ను కోర్టు కొట్టి వేసింది.

అంతేగాక.. విచారణకు హాజరు కాకుండా ఉండటానికే జగన్ పాదయాత్రను చేపడతాను అంటున్నారనే.. వ్యాఖ్యలు కూడా చేశారు న్యాయమూర్తి. ఆ విధంగా కోర్టు అనుమతి దక్కక పాదయాత్ర విషయంలో జగన్‌కు ఎదురుదెబ్బ తగిలింది. అయితే తన పార్టీ కార్యకర్తల సమావేశంలో జగన్ పాదయాత్ర గురించి మరో ప్రకటన చేశారు. కచ్చితంగా పాదయాత్ర చేపడతాను.. అని ఆయన వ్యాఖ్యానించారు. మరి అక్టోబర్ నెలాఖరు అంటున్నారు కాబట్టి.. దానికి కొంత సమయం ఉంది. అప్పటిలోగా జగన్ తన పాదయాత్రకు కోర్టు నుంచి అనుమతి సంపాదిస్తారా? అనేది చర్చనీయాంశంగా మారింది.

### 'కాపు' హామీలను విస్మరిస్తున్నారెందుకు?

రాష్టం ఇచ్చారని పేర్కొన్నారు. టీడీపీలో ఉన్న కాపు మంత్రులు, నేతలు కూడా వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యమ కాలంలో వ్యూహాత్మక మౌనం పాటిస్తే.. ముద్రగడను కోనేశామని విష్రపచారం చేస్తున్నారని, హామీలను నెరవేర్చాలని రోడ్డెక్కితే ముద్రగడ అమ్ముడుపోయాడని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2050 వరకు ముఖ్యమంత్రిగా ఉండాలని చంద్రబాబు, ఆయన కొడుకు తహతహలాడుతున్నారని ముద్రగడ వ్యాఖ్యానించారు.

### మంత్రి పదవి ఆశించలేదు..

ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. కానీ అర్ధరాత్రి వరకూ వేచి చూసినా హరిబాబు పేరు బయటకు రాలేదు. ఆదివారం ఉదయమైనా వెల్లడిస్తారేమోనని ఆశగా ఎదురు చూసినా.. అదీ జరగలేదు. ఆఖరు నిముషంలో హరిబాబుకు కేంద్ర మంత్రి పదవి చేజారిపోవడానికి కారణాలేమిటన్న దానిపై పార్టీలో చర్చ జరుగుతోంది. బీజేపీ అధ్యక్షుడిగా హరిబాబు ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం పార్టీతో స్నేహపూర్వక సంబంధాలు నెరపడంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. బీజేపీ, టీడీపీ సంబంధాల మధ్య ఎలాంటి విభేదాలు తలెత్తకుండా చూడగలుగుతున్నారు. వచ్చే రెండేళ్లలోనూ పార్టీ పరంగా కీలకంగా వ్యవహరించాల్సి ఉన్నందున తాజా విస్తరణలో అవకాశం ఇవ్వలేదేమోనన్న చర్చ జరుగుతోంది. దీనిపై హరిబాబు స్పందించారు. పార్టీ అప్పగించిన ఎలాంటి బాధ్యతలనైనా సమర్థంగా నిర్వహించాలనే తాను కోరుకుంటానని చెప్పారు. మంత్రివర్గ విస్తరణకు హాజరయ్యేందుకే ఢిల్లీ వెళ్లానని, పార్టీ పెద్దల నుంచి పిలుపొచ్చి కాదని అన్నారు. మంత్రి పదవి ఇవ్వాలంటే చాలా రకాలైన సమీకరణాలు చూసుకోవాల్సి ఉంటుందని, అన్నీ అనుకూలిస్తేనే పదవులు వరిస్తాయన్నారు. పార్టీలో నిబద్ధత ఉన్న నాయకుడిగా అన్ని ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోవాల్సిన అవసరం ఉందని హరిబాబు వ్యాఖ్యానించారు.

### రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి తక్షణ వైద్య సేవలు

ఏర్పాటు చేయాలని అన్నారు. ఇటువంటి సందర్భాలలో ప్రభుత్వం తీసుకున్న ప్రమాణాలను చూస్తే 40 శాతం వరకు మరణాల రేటు తగ్గిందన్నారు. మరణాలు రేటు తగ్గించడంలో ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేటు ఆసుపత్రులు కూడా సహకరించాలని అన్నారు. యలమంచిలి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను మరింత అభివృద్ధి చేసి అన్ని వసతులతో కూడిన ట్రామాకేర్ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ వైద్యశాలలు లేని చోట, ప్రైవేటు ఆసుపత్రులు ఉన్న చోట రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగినట్లయితే అక్కడ తప్పని సరిగా 108 సేవలు వినియోగించుకోవాలని జిల్లా కోఆర్డినేటర్ బాలరాజును కలెక్టర్ ఆదేశించారు. ఐఎంఎ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అన్ని ప్రవేటు ఆసుపత్రుల యాజమాన్యం లీగల్, మెడికో లీగల్ అంశాలపై అవగాహన పెంచుకోవాలని, పోలీసు ఇన్ఫర్మేషన్, వూండ్ సర్టిఫికేట్, ప్రథమ చికిత్స రిజిస్టర్లను తప్పక నిర్వహిస్తే ఎటువంటి కేసుల బెడద వుండదని అన్నారు. ఏపీ నర్సింగ్ హెూమ్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ పద్మలత మాట్లాడుతూ క్షతగాత్రులకు సేవ చేసే ఉద్దేశ్యంలో ఉండగా మరణాలు సంభవించడం పెద్ద తలనొప్పిగా మారుతోందని అన్నారు. అదే సమయంలో రోగుల బంధువులు ఆసుపత్రులపైన, సిబ్బందిపైన దాడి చేసిన సంఘటనలూ లేకపోలేదని గుర్తు చేశారు. అందుకు స్పందించిన కలెక్టర్ తక్షణమే ఈ విషయానికి పరిష్కార మార్గాన్ని సూచిస్తానన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రమేష్, జిల్లా ఆసుపత్రి కోఆర్డినేటర్ డాక్టర్ నాయక్, ప్రాంతీయ నేత్ర వైద్య శాల సూపరింటెండెంట్ డాక్టర్ నరసింహం తదితరులతోపాటు పలు ప్రభుత్వ, ప్రవేటు ఆసుపత్రుల వైద్యాధికారులు తదితర సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొన్నారు.

### ర్యాగింగ్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలి

స్నేహితులను ఏర్పరచకునే సందర్భంలో ఆచితూచి వ్యవహరించాలన్నారు. విద్యార్థి వ్యవహరాల డీన్ ఆచార్య జి.సుధాకర్, ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.ఎస్ ప్రసాద బాబు, దిహిందూ పత్రిక బ్యూరోచీఫ్ సుమిత్ భట్టాచార్య తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో మొక్కలు నాటారు.

# అన్ని విఘ్నాలు తొలగించేది వినాయకుడు

- వినాయకుడు కరుణాకటాక్షాలు అందరికీ ఉండాలి
- నిమజ్జనంలో అపశృతులు చోటుచేసుకోకూడదు
- అనువు మహోత్సవంలో ట్రాఫిక్ రూల్స్ పాటించండి
- 50 అడుగుల వినాయకుడిని దర్శించుకున్న ట్రాఫిక్ ఏసీపీ ప్రభాకర్



మురళీనగర్‌: స్థానిక మురళీనగర్‌లో వర్మ కాంప్లెక్స్ జంక్షన్ వద్ద నుంచి బాలభాను స్కూలుకు వెళ్తున్న దారిలో సెక్టార్-8 వద్ద క్రియేటివ్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన 50 అడుగుల వినాయక విగ్రహాన్ని విశాఖ నగర ట్రాఫిక్ ఏసీపీ కింజరాపు ప్రభాకర్ సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రియేటివ్ యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి మహోత్సవాలు స్థానికంగా నిర్వహించడం ఎంతో ఆనంద దాయకమని అన్నారు. నేటి యువత పెడదోవ పట్టకుండా ఆధ్యాత్మిక, భక్తిభావాలతో కూడి సక్రమ మార్గాననడుచుకోవాలని ఆయన సూచించారు. నేటి ఆధునిక సమాజంలో వికృత ధోరణులు అవలంబించడానికి ముఖ్య కారణం మానవతా ధర్మాన్ని పాటించకపోవడమే ప్రధాన కారణమని ఆయన అన్నారు. సమాజంలో యువత మంచి కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా వినాయక నవరాత్రులు చేస్తున్న భక్త బృందాలు కొన్ని చోట్ల రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తూ చవితి పందిళ్లు ఏర్పాటు చేయడం జరుగుతోందని, దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలగడమే కాకుండా రాత్రుళ్లు చిన్న చిన్న ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని వివరించారు. అందువలన రోడ్డుపై గోతులు తవ్వి స్తంభాలు పాతి టెంట్‌లు ఏర్పాటు చేయడం లాంటివి నివారించాలని అన్నారు. వినాయక నిమజ్జనం కార్యక్రమంలో ఎటువంటి అపశృతులు కలగకుండా భక్తిభావాలతో జరపాలని అన్నారు. నిమజ్జన సమయంలో రోడ్లపై మద్యం సేవించి వికృత నాట్యాలు చేయడం, బైక్‌లపై స్నేక్ డ్రైవింగ్‌లు చేయడం లాంటి తదితర వికృత చేష్టలు చేయడం వలన మీతో పాటు తోటి ప్రయాణీకులకు ప్రమాదాలతో పాటు ప్రాణ నష్టం కూడా జరిగే అవకాశాలున్నందున ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రత పాటించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారి దర్శన అనంతరం అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో సుమారు 18 రకాల వంటకాలతో సుమారు 5 వేల మంది భక్తులకు అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని స్థానికులు జి. సుబ్బు దంపతులు మరియు మురళీనగర్ స్థానికుల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రియేటివ్ యూత్ కమిటీ సభ్యులైన పూజారి రాము, జి. నర్సింగ్, కొల్లి సంతోష్, జికె శంకర్, ఎన్. శ్రీను, దిలీప్, శివకుమార్, వినోద్, సతీష్ కుమార్, వావిలాపల్లి రవికుమార్, సనపల నవీన్ కుమార్, అన్నెపు ఉమామహేష్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల సమీక్ష




విశాఖపట్నం: కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికల ప్రక్రియను సమీక్షించిన కాంగ్రెస్ నేతలు. దేశవ్యాప్తంగా జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా నగరం జరుగుతున్న సంస్థాగత ఎన్నికల ప్రక్రియను సోమవారం నగర కాంగ్రెస్ కార్యాలయంలో పిసిసి ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాసరావు, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బెహరా భాస్కరరావు సమీక్షించారు.

ఈ సందర్భంగా పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాస రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలు నగరంలో కార్యకర్తల సహ కారంతో విజయవంతంగా పూర్తి చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉన్నామని, నగరంలో ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీకి సహకరిస్తున్నారని ఈ సమయంలో కార్యకర్తలు ప్రజలతో మరింత మమేకమై పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలని అన్నారు.

సంస్థాగత ఎన్నికల్లో కూడా రాష్ట్రంలోని అన్ని జిల్లాలకన్నా విశాఖ నగర కాంగ్రెస్ కమిటీ ముందంజలో ఉండేవిధంగా కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. బెహరా భాస్కరరావు మాట్లా డుతూ సంస్థాగత ఎన్నికలను వేగవంతంగా పూర్తి చేయాలని చెప్పారు. నియోజకవర్గాలలో బ్లాక్ అధ్యక్షులు, కార్యవర్గ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలతో మమేకమైనవారిని పార్టీలో చేర్చుకుని వారికి కమిటీలలో అవకాశం కల్పించాలని అన్నారు. ఇప్పటికే కొన్ని బ్లాక్ అధ్యక్షుల ఎన్నిక పూర్తికావచ్చిందని, మిగతా ఎన్నికలను పూర్తి చేసి నగర కమిటీకి అందజేయాలని కోరారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి, సేవాదళ్ చైర్మన్ పెంటపల్లి సత్యనారాయణ, బీసీ సెల్ చైర్మన్ కొణతాల శ్రీనివాస్, అఖిల భారత యుజన కాంగ్రెస్ ఎన్నికల అధికారి వేగి వెంకటేశ్, కాంగ్రెస్ నాయకులు జగ్గుపల్లి అప్పలరాజు, గొంపా గోవింద్, కంటుమచ్చు తాతారావు, గుత్తుల శ్రీను, బూత్ రిటర్నింగ్ అధికారులు కర్రి రామారెడ్డి, బండారు శ్రీనివాసరావు, కాళ్ల సూర్యప్రకాశ్‌రావు, వర్మ, పీతల సూర్యారావు, ఉరికూటి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం

భీమునిపట్నం: భీమిలిలో వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవాలు ఘనంగా జరిగాయి. భారీ ఊరేగింపుల నడుమ నిర్వాహకులు ఈ కార్యక్రమం నిర్వహించారు. బొక్కీదొర మేడ జంక్షన్‌లో ది యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ పరిసరాలలో ఇతర మండపాలలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు.

### మొక్కలు నాటే కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టి

# వారంలోగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్



విశాఖపట్నం: జిల్లాలో మొక్కలు నాటే కార్యక్రమం ముమ్మరంగా చేపట్టి వారంరోజుల లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధికారులకు తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉడా, జివియంసి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, అటవీశాఖ అధికారులతో జిల్లాలో జరుగుతున్న మొక్కలు నాటే కార్యక్రమంపై ఆయన సమీక్షించారు. 24000 మొక్కలను ఎన్‌టిపిసిలో నాటినట్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు తెలిపారు. విశాఖ అటవీ ప్రాంతంలో 2.49 లక్షల మొక్కలు, నర్సీపట్నం అటవీ ప్రాంతంలో 2.45 లక్షల మొక్కలు, పాడేరులో 5.82 లక్షల మొక్కలు నాటినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. ఉడా అధికారులు 49.200 మొక్కలు నాటినట్లు జివియంసి వారు 25000 మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు లక్ష్మీనారాయణ, ఉడా డిఎఫ్‌ఒ రాజారావు, దామోదర్, డిఎఫ్‌ఓ సత్యనారాయణ పడాల్ తదితరులు పాల్గొన్నారు.

### శానిటేషన్, సెక్యూరిటీ కార్మికులకు

# తక్షణమే పిఎఫ్ డబ్బులు అందించాలి

మాధవధార : శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రిలో శానిటేషన్, సెక్యూరిటి కార్మికులకు ఎజైల్ సెక్యూరిటి ఫోర్స్ ప్రైవేటు లిమిటెడ్ తక్షణమే పిఎఫ్ డబ్బులు అందించాలని శ్రీకాకుళం రిమ్స్ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు డి.గణేష్ డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా మర్రిపాలెంలో గల ఉద్యోగుల భవిష్య నిధి కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 జూన్ నుండి గత యేడాది జూలై వరకు యాజమాన్యం కాంట్రాక్ట్ చేశారని ప్రతి కార్మికుని దగ్గర నుండి నెలకు రూ. 1000 వసూలు చేసి ఇఎస్ఐ, పిఎఫ్ కింద జమ చేసామని చెప్పి కార్మికులను మోసం చేశారని అన్నారు.

ఈ సంస్థ 25 నెలల పాటు కాంట్రాక్టు చేసారని తెలిపారు. అదేవిదంగా ఇఎస్ఐకి రూ.133, ఈపిఎఫ్‌కి రూ.700 వసూలు చేసినట్టు యాజమాన్యం కార్మికులకు చెప్పారని అన్నారు. 25 నెలలకు గాను రూ. 17500 రావాలని ఇది కార్మికుని షేర్ మాత్రమేనని యాజమాన్యం షేర్ రూ. 20,000 కట్టాలని అన్నారు. ఒక్కొక్క కార్మికునికి రూ.17,500 మాత్రమే కార్మికుని ఎకౌంట్‌లో యాజమాన్యం జమ చేసారని అన్నారు.

యాజమాన్యం చేసిన అన్యాయాలను ఈ యేడాది మే నెలలో శ్రీకాకుళంజిల్లా పిఎఫ్ కమిషనర్‌కు అదేవిదంగా జిల్లా కలెక్టర్‌కు పలు మార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోక పోవడం వల్ల విశాఖజిల్లాలో ఈ ధర్నా నిర్వహించామని తెలిపారు.

తక్షణమే ఎజైల్ సెక్యూరిటిఫోర్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శ్రీకాకుళం రిమ్స్ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎ.శ్యామలమ్మ, ప్రదాన కార్యదర్శి డి.సింహాచలం, టి.రామారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.సూర్యనారాయణ, కె.రవి, డి.జయమ్మ, డి.భారతి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన మేధావి.. డాక్టర్ రాధాకృష్ణన్!

- ఏయూ వీసీ నుంచి భారత రాష్ట్రపతి వరకూ ప్రస్థానం
- విశాఖ మనసుల్లో చెరగని సంతకం సర్వేపల్లి



విశాఖపట్నం : ప్రపంచ దేశాల ప్రశంసలు అందుకున్న గొప్ప మేధావి అతను.... ఎన్నో తరాలకు స్ఫూర్తిగా నిలిచిన, నిలుస్తున్న విద్యావేత్త, వేదాంతి, మానవతావాది. తత్వవేత్తగా, రాజనీతజ్ఞుడిగా, వక్తగా, పరిపాలనాదక్షునిగా ఖ్యాతిగాంచిన నిరంతర సత్యాన్వేషి ఆయన. అతడే మన భారతరత్న తొలి అవార్డు గ్రహీత, మాజీ రాష్ట్రపతి, ప్రపంచ ప్రఖ్యాత మేధావి అయినటువంటి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. పుట్టింది మద్రాస్ సమీపంలోనే అయినప్పటికీ తన జీవితమంతా అధికంగా గడిపింది తెలుగువారితోనే. 1888 సెప్టెంబరు 5వ తేదీన జన్మించిన సర్వేపల్లి జయింతిని ఉపాధ్యాయు దినోత్సవంగా నిర్వహించుకుంటూ జాతి ఆయనకు ఘననివాళి ఏటా అర్పిస్తోంది. దేశ విద్యా, రాజకీయ, పాలన రంగాలను అత్యంతగా ప్రభావితం చేసిన ఆ మేధావితో సుందర విశాఖకు, విశిష్టమైన ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఎంతో అవినాభ సంబంధం ఉంది.

ఎన్నిక ద్వారా ఏయూకు వీసీగా సర్వేపల్లి: డాక్టర్ సర్వేపల్లి ఏయూకు రెండవ వీసీగా వ్యవహరించారు. గాంధీజీ పిలుపు మేరకు స్వాతంత్ర్య సమరంలోకి వెళ్లిన ప్రథమ ఉపకులపతి సిఆర్‌రెడ్డి సూచన మేరకు డాక్టర్ రాధాకృష్ణన్ విశాఖ వచ్చారు. అయితే అప్పట్లో వీసీ పదవికి ఎన్నిక జరిగేది. అప్పుడు జరిగిన ఎన్నికల్లో మద్రాస్ యూనివర్శిటీ ఉపకులపతి అయిన బహ్మర్షి రఘుపతి వెంకటరత్నం నాయుడు పోటీచేయుగా సర్వేపల్లి అతనిపై గెలిచారు. 1931 మార్చి 6వ తేదీన జరిగన ఎన్నికల్లో నాటి సెనేట్ సభ్యులు సర్వేపల్లిని వీసీగా ఎన్నుకొన్నారు. పిన్నవయుసులోనే గురుతరమైన బాధ్యతలను చేపట్టి తన పనితనంతో మేధావులను సైతం అబ్బురు పరిచారు.

ఏయూ ప్రగతికి సర్వేపల్లి బాటలు: ఏయూ అభివృద్ధికి సర్వేపల్లి ఎన్నో బాటలు వేశారు. 1926 ఏప్రిల్ 26వ తేదీన బెజవాడలో ఏర్పడిన ఏయూ, అత్తెసర వసతులతో 1930 సెప్టెంబరులో విశాఖ వచ్చింది. దీంతో దీని ప్రగతికి సర్వేపల్లి ఎంతగానో శ్రమించారు. ఎన్నో కొత్త కోర్సులు, శాఖలు ప్రారంభించి దేశంలో దీని ఖ్యాతిని పెంచారు. 1931 జులై 1వ తేదీన బొబ్బిలి రాజు సహకారంతో యూనివర్శిటీ కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ ప్రారంభించారు. తాను తత్వశాస్త్రమేధావి అయినప్పటికీ ఎంతో ముందు చూపుతో సైన్స్ కోర్సుల బోధనకు వర్శిటీలో పెద్దపీట వేశారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ, కెమికల్ టెక్నాలజీ కోర్సులను ఆయన హాయంలో ప్రారంభించారు. తనకు ఎంతో ఇష్టమైన తత్వశాస్త్రాన్ని కూడా 1932 ప్రారంభించారు. ఎందరో మేధావులను ఏయూకు తీసుకు వచ్చారు. అంతేకాకుండా వీసీగా ఉంటూనే ఈ కోర్సు విద్యార్థులకు తరగతులను కూడా బోధించేవారు.

మరోవైపు ఎన్నో నిర్మాణాలకు ఏయూలో బీజం వేసింది సర్వేపల్లే. విద్యార్థులకు హాస్టళ్లు, గ్రంథాలయం, సిబ్బంది క్వార్టర్లు, పవర్‌హౌస్, ఆధునిక తరగతి గదుల నిర్మాణం వంటివి ఈయన హయంలోనే చేపట్టారు. విశ్వకవి రవీంద్రుడు, గానకోకిల సరోజినినాయుడు, ప్రముఖ సంపాదకుడు సివై చింతామణి, మోక్షగుండం విశ్వేశ్వరయ్య వంటివారిని ఏయూలో పర్యటించి ఉపన్యాసాలు ఇప్పించారు. ప్రముఖ భౌతికశాస్త్రవేత్త సివిరామన్,

పముఖ తత్వవేత్త, కేంద్ర మంత్రి హ్యూమన్ కబీర్, వికెఆర్ విఠల్, టిఆర్ శేషాద్రి, సూరిభగవంతం, హీరన్‌ముఖర్జీ, ఎస్‌సి చావ్లా వంటి విద్యావేత్తలను, శాస్త్రవేత్తలను గౌరవ ఆచార్యులగా సర్వేపల్లి నియమించి ఏయా ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశారు.

పదవీ కాలం ముగియక ముందే వీసీగా రాజీనామా: రెండోసారి వీసీగా పదవీకాలం ముగియక ముందే పదవికి రాజీనామా చేశారు డాక్టర్ సర్వేపల్లి. ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ నుంచి ఆచార్యునిగా ఆహ్వానం రావడంతో 1936 మేలో వీసీ పదవి త్యజించి అక్కడి వెళ్లారు. తర్వాత కాలంలో పలు పదవులను సర్వేపల్లి అలంకరించారు. రష్యాలో భారత రాయభారిగా, స్వాతంత్ర్య భారత తొలి విద్యా కమిటీ ఛైర్మన్‌గా, యూజీసీ ఛైర్మన్‌గా, భారత ఉపరాష్ట్రపతిగా రెండు పర్యాయాలు, భారత రాష్ట్రపతిగా పదవులు చేపట్టి ఏయూ ఖ్యాతిని, విశాఖ ప్రతిష్టను నలుదిశలా చాటారు.

గౌరవ డాక్టరేట్‌తో సత్కరించిన ఏయూ:

తన ఉన్నతికి, విశిష్టతకు ఎంతగానో పాటుపడిన సర్వేపల్లిని ఆంధ్రకళామ్మతల్లి సుముచితంగా గౌరవించుకుంది. ఎక్కడ ఉన్న విశాఖపై ఎనలేని అభిమానం కలిగి ఉండే సర్వేపల్లి ఏయూ కార్యక్రమాలకు ఆహ్వానించడమే తడువుగా హాజరయ్యేందుకు మొగ్గుచూపేవారు. 1927 డిసెంబరు 5వ తేదీన జరిగిన తొలి స్నాతకోత్సవానికి విశిష్ట అతిథిగా విచ్చేచి తర్వాత రోజుల్లో ఏయూకే వీసీ అయిన గౌరవం పొందిన డాక్టర్ రాధాకృష్ణన్ మరోసారి స్నాతకోత్సవాలకు కూడా అతిథిగా విచ్చేచారు. 1953లో జరిగిన స్నాతకోత్సవాలకు హాజరుకాగా ఆనాడు ఏయూ గౌరవ డాక్టరేట్‌తో సర్వేపల్లిని గౌరవించింది. ఏయూ రజతోత్సవాలకు కూడా సర్వేపల్లి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఇక్కడి వారిని పులకింపజేశారు. మరోవైపు ఏయూ కూడా సర్వేపల్లిని ఎంతగానో గౌరవించింది, గౌరవిస్తూనే ఉంది. ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల భవనానికి సర్వేపల్లి పేరు పెట్టి నివాళి అర్పించింది. అతని నడిచిన నేలకు గుర్తుగా ఆర్ట్స్ కళాశాల ఆవరణలో డాక్టర్ రాధాకృష్ణన్ విగ్రహాన్ని నెలకొల్పింది. ఏయూ బిఇడి కళాశాల, ఏయూ పాఠశాల ఆవరణల్లోనూ సర్వేపల్లి విగ్రహాలు నెలకొల్పారు.

**కూలిన జ్ఞాపకాలు:** సర్వేపల్లి ఏయూ వీసీగా ఉన్న కాలంలో నగరంలో బీచ్ రోడ్ సమీపంలో ఆయన ఉన్న గృహాన్ని, రోడ్డు విస్తరణ పేరిట అధికారులు కూల్చివేశారు. అరుదైన ఈ గృహాన్ని, జ్ఞాపకాన్ని దశాబ్ధకాలం క్రితం కూల్చివేయంతో అతని జ్ఞాపకాలు విశాఖ వాకిట పరోక్షకంగా చెరిగి పోయాయి. అయినప్పటికీ విశాఖ వాసుల మదిలోనూ, ఈ నగర సిగలోనూ, ఏయూ వర్గాల మనస్సుల్లోనూ.... సర్వేపల్లి ఎప్పటికీ వాడని సిరిమల్లేనని చెప్పవచ్చు.



---- డాక్టర్ గుంట లీలావరప్రసాదరావు



# విజయభాను

## సంపాదకీయం

## కొంత లాభం, ఎంత నష్టం

పెద్ద నోట్ల రద్దుపై ఎట్టకేలకు ఆర్బీఐ నోరు విప్పింది. నల్లధనంపై బ్రహ్మాస్త్రంగా మన పాలకు లు చేసిన ప్రచారహోరులో నిజమెంత అన్నది ఇప్పుడిప్పుడే గణాంకాల రూపంలో వెలుగులో కి వస్తున్నది. రద్దయిన పెద్దనోట్లలో 99శాతం ఖజానాకు చేరాయని ఆర్బీఐ తొమ్మిది నెలల తర్వాత బయటపెట్టింది. చలామణిలో ఉన్న నోట్ల విలువ 15.44 లక్షల కోట్లు అయితే, అం దులో15.28లక్షల కోట్లు డిపాజిట్ అయ్యాయని తెలిపింది. 1000 రూపాయల నోట్లలో 1.4 శాతం మాత్రమే తిరిగి రాలేదని చెబుతూ, దాదాపు 99 శాతాన్ని తిరిగి రాబట్టామని ఘనతగా చెప్పుకున్నది. 500 నోట్ల సంగతి ఇంకా చెప్పలేదు. మరోవైపు దీన్నే పెద్ద ఎత్తున డబ్బు బ్యాంకు ల్లో జమకావటం వల్ల రహస్యం అనేది తొలిగిపోయిందని, ఇది మన ఆర్థిక మంత్రి సాధించి న ఘనకార్యంగా చెప్పుకొచ్చారు. అయితే ఇన్నాళ్లు గడిచాక సాధించింది ఇదీ అని చెప్పుకోలేని స్థితిలో ఇప్పు డు ఆర్బీఐ, ప్రభుత్వాధినేతలు చెబుతున్న కబుర్లు ఎవరికైనా ఆగ్రహం తెప్పిస్తా యి. నిజానికి కరెన్సీ లెక్కపెట్టడానికి ఇంత సుదీర్ఘ సమయం తీసుకోనవసరం లేదు. ఆ డబ్బం తా ఒకేచోట, ఒకేరోజు జమయ్యిందేమీ కాదు. ప్రతి రోజూ ప్రతి బ్యాంకులోనూ లెక్కలు సరిచూసుకుంటూనే కరెన్సీ తీసుకుంటారు. ఒకటికి పదిసార్లు సరిచూసుకుంటారు. జమ అయిన వివరాలు ఎప్పటికప్పుడు చేరవేయాల్సిన చోటుకు చేరవేస్తారు. ఇలా అందజేసిన వివరాలన్నీ ఆర్బీఐకి చేరుతూనే ఉంటాయి. గడువు ముగిసిన వెంటనే ప్రభుత్వానికి వివరాలివ్వటం ఆర్బీఐకి కష్టమైన పనేమీ కాదు. ఎంత లెక్కలు వేసినా ఒకటి రెండు రోజులకు మించిన పని కాదు. ఈ మాత్రానికే ఇంత ఆలస్యం చేసి కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా జమ అయిన నోట్ల వివరాలివ్వటం హాస్యాస్పదం.

నిరుడు నవంబర్ 8న రాత్రి పొద్దుపోయిన తర్వాత ప్రధాని నరేంద్రమోదీ పెద్ద నోట్ల రద్దు ప్రకటన చేస్తూ ఇక రేపటి నుంచి శు భోదయమే అన్నారు. నల్లకుబేరులు తెల్లమొఖాలేస్తారని, నల్లధనమంతా మాయమై సంపదంతా ప్రజలందరికీ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. కరెన్సీ వ్యవస్థలో మూడు లక్షలకోట్ల మేర నల్లడ బ్బు ఉన్నదని, దాన్నంతా లెక్కలు చెప్పలేని వారం తా దాన్ని వదులుకుంటారని నమ్మబలికారు. దీం తో పెద్ద నోట్ల రద్దు పర్యవసానాలు అనుభవంలోకి రాని ప్రజలు తెల్లారి రోజువారీ జీవితం ఆరంభించటంతోనే వారి కష్టాలు మొదలయ్యాయి. చేతిలో ఉన్న పెద్ద నోట్లు చిత్తుకాగితాలై పోయాయి. దైనందిన అవసరాలు కూడా తీరని గడ్డు పరిస్థితి ఎదురైంది. ఇక పెండ్లీలు, ఇతర శుభకార్యాలు, నిర్మాణా ల కోసం ఇంట్లో డబ్బు దాచుకున్న వారిదైతే అరణ్యరోదనైంది. దైనందిన అవసరాలు తీర్చుకోవటం కోసం కావాల్సిన కొత్తనోట్లకోసం బ్యాంకుల ముం దు రాత్రి, పగలు పడిగాపులు కాయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఉద్యోగాలు, పనులు మాని బ్యాంకుల ముందు లైన్లలో నిలబడిన వారికి కూడా విడుతల వారీగా బ్యాంకులు ఇచ్చే డబ్బు దేనికీ సరిపోక జనాలు పడిన యాతన అంతా ఇంతా కాదు. మూతపడిన ఏటీఎంలు తెరుచుకోవటానికి, పరిమితంగానైనా అవసరాలు తీర్చుకోవటానికి డబ్బు చేతికి అందడం అనేది చాన్నాళ్లే పట్టింది. సుమారు 103 మంది బ్యాంకుల ముందు నోట్లకోసం లైన్ల లో నిలబడి ప్రాణాలు వదిలారంటే పెద్దనోట్ల రద్దు సృష్టించిన ఉపద్రవం తక్కువేమీ కాదు. ఇంత జరిగినా రిజర్వుబ్యాంకు తన వార్షిక నివేదికలో పెద్ద నోట్ల పర్యవసానానికి చివరిపేజీల్లో స్థానం కల్పించింది. ఇది ఏమాత్రం ప్రాధాన్యం లేని విషయంగా దాచిపెట్టే ప్రయత్నం చేయటమే విడ్డూరం. కొసమెరుపుగా దేశవ్యాప్తంగా ఉన్న నాలుగువేల ఖజానాల్లో జమ అయిన కరె న్సీ నోట్ల లెక్కలను సరిచూసుకున్న తర్వాత ఇప్పుడు చెబుతున్న గణాంకాలు మారొచ్చని చెప్ప టం హాస్యాస్పదం. అవినీతికీ, నల్లడబ్బుకూ ముకుతాడు వేయటానికి పెద్దనోట్ల రద్దు ఓ మహాయజ్ఞంగా ప్రధాని మోదీ చెప్పారు. ఉగ్రవాదానికి అడ్డుకట్ట అన్నారు. శ్రీమంతులకు, నిజాయితీపరులకు మధ్య సాగే మహాసంగ్రామం అన్నారు. కానీ జరిగిందేమిటన్నది కండ్లముందు కనిపిస్తూనే ఉన్నది. చలామణిలో నల్లడబ్బు దాదాపుగా లేదని తేలిపోయింది. తిరిగిరాని నోట్లు కేవలం 16వేల కోట్లే. ఇదే నల్లధనం విలువ జీడీపీలో 0.1శాతమే. కానీ నోట్ల రద్దుతో జీడీపీలో ఒకశాతం కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. స్థూలంగా చూస్తే పెద్ద నోట్ల రద్దుతో పారిశ్రామిక ప్రగతి కుంటుపడింది. ఉపాధి కల్పన మందగించింది. వృద్ధిరేటు పడిపోయింది. అయితే కేవలం రాజకీయ కారణాలతోనే విమర్శలకు దిగి పెద్దనోట్ల రద్దు అనేదే పనికిమాలిన చర్యగా కొట్టిపారేయటం అనుచితమైనది. జవాబుదారీతనం, పారదర్శకత లేని ఆర్థిక కార్యకలాపాలే ప్రధాన స్రవంతిగా సాగే ఆర్థిక వ్యవస్థ ఎన్నటికీ, ఎవరికీ మంచి చేయదు. ఆర్థిక అరాచకత్వాన్ని పెంచటమే కాదు, ఆర్థిక అంతరాలను పెంచిపోషిస్తుంది. కాబట్టి అలాంటి చీకటి వ్యవహారాలను ఎప్పుడైనా అడ్డుకట్ట వేయాల్సిందే. మన పాలకులు చెబుతున్నంత లేకున్నా ఎంతో కొంత ప్రయోజనం ఒనగూరిందన్నది వాస్తవం.

## భూమికి తప్పిన పెను ప్రమాదం



భూమికి పెను ప్రమాదం తప్పింది. అంతరిక్షంలో భూ కక్ష్యకు చేరువలో తిరుగుతున్న ఫ్లొరెన్స్ అనే ఉల్క భూమికి అతి చేరువగా వచ్చింది. ఫ్లొరెన్స్‌తో పాటు దాని కక్ష్యలో ఉన్న రెండు చంద్రులు కూడా భూమికి చేరువగా వచ్చినట్లు నాసా పేర్కొంది. భూమికి 4.4 మిలియన్ మైళ్ల దూరం నుంచి ఉల్క వెళ్లినట్లు చెప్పింది. 1890 నుంచి ఈ ఉల్క ఇలా భూమికి చేరువగా వస్తోందని తెలిపింది. అయితే, శనివారం భూమికి ఈ ఉల్క అత్యంత చేరువగా వచ్చిందని వివరించింది. ఈ ఉల్క సైజు దాదాపు మూడు మైళ్లు లేదా 30 ఈజిప్టు పిరమిడ్ల సైజుకు సమానంగా ఉంటుందని వెల్లడించింది.

1981లో ఈ ఆస్టరాయిడ్‌ను అంతరిక్ష పరిశోధకులు తొలిసారిగా గుర్తించారు. ఫ్లొరెన్స్ నైటింగేల్ పేరు మీదుగా ఫ్లొరెన్స్ ఆస్టరాయిడ్ అని దీనికి నామకరణం చేశారు. ప్యూర్టోరికోలో గల అరేకిబో అబ్జర్వేటరీకి చెందిన ఆస్ట్రోనామర్లు ఈ ఉల్కపై అధ్యాయనం చేస్తున్నారు. 2017లో భూమికి అతి చేరువగా వచ్చిన ఈ ఉల్క తిరిగి 2,500వ సంవత్సరంలో భూమికి చేరువగా వస్తుందని నాసా శాస్త్రవేత్తలు తెలిపారు. ప్రతి 2 వేల సంవత్సరాలకు ఒక్కసారి అంతరిక్షంలోని ఫుట్‌బాల్ మైదానం అంత వెడల్పు గల ఓ ఉల్క భూమిని ఢీ కొడుతుందని చెప్పారు.

కేవలం 10 లక్షల సంవత్సరాలకు ఒక్కసారి మాత్రమే మానవ మనుగడకు ముప్పు వాటిల్లేంత పెద్ద ఉల్క భూమిని ఢీ కొడుతుందని వివరించారు. గతేడాది కారు సైజులో ఉన్న ఓ ఉల్క భూమి వైపు దూసుకు వచ్చిన విషయం తెలిసిందే. అయితే, వాతావరణంలోకి ప్రవేశించడం వల్ల వాయు రాపిడికి అది భూమిని ఢీ కొట్టే లోపే మండిపోయింది.

## 3 రష్యా కాన్సులేట్ల స్వాధీనం



వాషింగ్టన్: అమెరికా-రష్యాల మధ్య దౌత్య సంబంధాలు మరింత దిగజారాయి. శాన్‌ఫ్రాన్సిస్కో, న్యూయార్క్, వాషింగ్టన్‌ల్లోని రష్యా దౌత్య కార్యాలయాలను అమెరికా శనివారం స్వాధీనం చేసుకుంది. రెండు రోజుల్లో వీటిని ఖాళీ చేయాలంటూ ట్రంప్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నట్టు అధికారులు తెలిపారు. గత నెలలో తమ దేశంలోని అమెరికా దౌత్య సిబ్బందిని రష్యా సగానికి పైగా తగ్గించింది. దీనికి ప్రతిగా ట్రంప్ ప్రభుత్వం ఈ నిర?యం తీసుకుంది. దౌత్య కార్యకలాపాలకు రష్యా ఈ కార్యాలయాలను ఇకపై ఉపయోగించుకోవడానికి వీల్లేదని ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు.

భద్రత, నిర్వహణ సహా ఈ మూడు కార్యాలయాలూ పూర్తి స్థాయిలో తమ అధీనంలోనే ఉంటాయని స్పష్టం చేశారు.

ప్రభుత్వ అనుమతి ఉంటే తప్ప వీటిల్లోకి రష్యా దౌత్యవేత్తలకు ప్రవేశం కల్పించమన్నారు. దీనిపై రష్యా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఖాళీ చేయకపోతే తమ దౌత్య కార్యాలయం తలుపులు బద్దలు కొడతామని ఎఫ్‌బీఐ హెచ్చరించిందని రష్యా ఆరోపించింది. అమెరికాది దూకుడు చర్యగా అభివరి?ంచింది. అయితే ఈ ఆరోపణల్లో నిజం లేదని అమెరికా పేర్కొంది. రష్యా ఎంబసీ ప్రతినిధుల సమక్షంలో ప్రభుత్వ అధికారులు ఈ మూడు కార్యాలయాలను తనిఖీ మాత్రమే చేసినట్టు సంబంధిత అధికారి తెలిపారు.

## మద్యంపానం ఆడవాళ్లకంటే మగవాళ్లకే ఎక్కువ హాని



లండన్: ఎక్కువ స్థాయిలో ఆల్కహాల్ తీసుకోవడం వల్ల ఆడవాళ్లకంటే త్వరగా మగవాళ్లకే ఎక్కువ హాని కలుగుతోందని శాస్త్రవేత్తల తాజా సర్వేలో వెల్లడైంది. యూరోపియన్ కాలేజ్ నిర్వహించిన న్యూరోసైకో ఫార్మకాలజీ వార్షిక సదస్సులో ఫిన్‌లాండ్ శాస్త్రవేత్తలు ఈ విషయాన్ని ప్రస్తావించారు. ఎక్కువ స్థాయిలో అల్కాహాలిక్ సేవించే ఆడ, మగవాళ్ల మెదడు పనితీరులో చాల మార్పులు గమనించామని తూర్పు ఫిన్లాండ్ యూనివర్సిటీ శాస్త్రవేత్త అవుటి క్యారే తెలిపారు. దీరెకాలికంగా మద్యం సేవించడం యువత ఆరోగ్యానికి హాని కరమని, ఆడవాళ్ల మెదడు పనితీరులో కంటే మగ వారి మెదడు పనితీరులో సమూల మార్పులు చోటు చేసుకోవడం గుర్తించామని ఆయన పేర్కొన్నారు.

మద్యం ఎక్కువగా సేవించే ఒకే వయస్సు గ్రూప్‌కు చెందని కొంతమంది యువతులను, యువకులను ఒక గ్రూప్‌గా, తక్కువగా ఆల్కహాల్ తీసుకునే మరి కొంతమంది రెండో గ్రూప్‌గా విభజించి వారి మెదళ్ల పనితీరును పరిశీలించమన్నారు. ఆల్కహాల్ తీసుకునే గ్రూప్ కంటే తీసుకునే వారి మెదడు పనితీరులో చాల మార్పులు సంభవించాయని క్యారే తెలిపారు. ఇక ఆల్కహాల్ తీసుకునే గ్రూప్‌లో ఆడవారి కంటే మగవారి మెదడు స్పదించే తీరులో ఎక్కువ వ్యత్యాసం కనపడిందని పేర్కొన్నారు.

## ఉత్తరాఖండ్‌లో ప్రమాదం

### ముగ్గురు మృతి

డెహ్రాడూన్: ఉత్తరాఖండ్‌లో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు పోలీసులు సహా ముగ్గురు మ ృతి చెందారు. చంపావతి జిల్లా మతియాని గ్రామంలో జరిగే పండుగలో పాల్గొనేందుకు సశాస్త్రసీమ బల్(ఎస్ఎస్‌బి) సభ్యులు వాహనంలో ప్రయాణిస్తుండగా ఘటీఘాట్ వద్ద లోతైన కాలువలో పడిపోయింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మ ృతి చెందారు. వారిని మధ్యప్రదేశ్ నుంచి వచ్చిన హెడ్ కానిస్టేబుల్ సందీప్‌కుమార్ మిశ్రా(35), రాజస్థాన్‌కు చెందిన కానిస్టేబుల్ ఆంచల్ సింగ్(25), వాహనం డ్రైవర్ రాజుభండారి(35)గా గుర్తించారు. మరో ఇద్దరు ఎస్ఎస్‌బీ సభ్యులు తీవ్రంగా గాయపడ్డారని చంపావతి పోలీసులు తెలిపారు.

## సమవిసమయం

### 'అభ్యుదయ కిరణం - గురువు'

మనిషిని ఆదివాసి నుండి  
అనంత లోకాలపై ఆధిపత్యానికి  
సోపానాలు వేస్తూ  
మానవ మేథోసంపత్తును  
ఉన్నత శిఖరాలకు చేరుస్తున్న  
ఒక వెలుగు కిరణం... గురువు  
'విద్య ఒక తపస్సు  
జీవితానికి అది... ఓ ఉషస్సు'  
అన్న సూక్తిని నిజం చేస్తూ  
అనుక్షణం శోధిస్తూ...  
అనునిత్యం బోధిస్తూ...  
విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పి  
శిష్యోన్నతే గురుదక్షిణగా భావించి  
దిశ నిర్దేశనంలో దిక్సూచియైన  
దైవ స్వరూపుడు  
మా గురువర్యులు

...కవితా రచన  
ఆర్.శంకర్  
సెల్ నెం:9849213779

## పంచాంగం

మాసం : భాద్రపద ; తిథి :చతుర్ధశి ఉ.11.50; ధనిష్ఠ మ.2.02; రా.వ.9.06ల 10.40

మంగళవారం 05-09-2017

**మేషం** : ఆంతరంగిక సమస్యలకు పరిష్కార మార్గం కానవస్తుంది. ముఖ్యుల రాకలు పెరుగుతాయి. ఆటోమొబైల్, ట్రాన్సుపోర్టు, మెకానికల్ రంగాలలోని వారికి చికాకులు తప్పవు. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు.

**వృషభం** : బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఉద్యోగస్తులకు స్థానమార్పిడి, కొత్త బాధ్యతలు చేపట్టే ఆస్కారం ఉంది. రాజకీయ నాయకులు తరచు సభా సమావేశాలలో పాల్గొంటారు. బంధుమిత్రలతో పట్టింపులు ఎదుర్కొంటారు. ఉమ్మడి వ్యాపారం సౌమ్యంగా సాగుతుంది.

**మిథునం** :మీ పాత సమస్యలు పరిష్కారం కాకపోవడంతో కొంత నిరుత్సాహానికి గురవుతారు. కష్ట సమయంలో సన్నిహితులకు అండగా నిలుస్తారు. సోదరులతో సత్సంబంధాలు నెలకొంటాయి. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. ఆర్థిక విషయాలలో కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ ముఖ్యుల సహకారం వలన సమసిపోతాయి.

**కర్కాటకం :** కళాకారులకు రచయితలకు, పత్రికా రంగంలోని వారికి పురోభివృద్ధి కానరాగలదు. అలౌకిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆరోగ్య సమస్యలు తప్పవు. వస్త్ర, బంగారు, వెండి రంగాలలోని వారికి సంతృప్తి కానవస్తుంది. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిది.

**సింహం** : ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి చికాకులు తప్పవు. శ్రమాధిక్యత వల్ల అస్వస్థతకు లోనవుతారు. కళాకారులకు, రచయితలకు, పత్రికా రంగాలలోని వారికి అనుకూలమైన కాలం. ఉపాధ్యాయులకు ఒత్తిడి పెరుగుతుంది. స్థిరాస్తి అమ్మకం చేయాలనే మీ ఆలోచన మరికొంత కాలం వాయిదా వేయడం మంచిది.

**కన్య** : నూతన దంపతులకు కొత్తకొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. స్థిరాస్తి క్రయవిక్రయాలకు సంబంధించిన వ్యవహారాలలో మెళకువ అవసరం. దైవ కార్య క్రమాల పట్ల ఏకాగ్రత వహిస్తారు. ప్రత్యర్థులతో రాజీ కుదురుతుంది. న్యాయవాదులు చికాకులు ఎదుర్కొంటారు. బ్యాంకింగ్ వ్యవహారాలలో మెళకువ అవసరం.

**తుల** : కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు పనివారలతో చికాకులు తప్పవు. ధనం నిల్వ చేయాలనే మీ ఆలోచన ఫలించదు. ఉద్యోగస్తులకు బాధ్యతలు అధికం అవ్వడంతోపాటు, ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. ఆపద సమయంలో మిత్రులు అండగా నిలుస్తారు. శత్రువులు మిత్రులుగా మారుతారు.

**వృశ్చికం** : స్త్రీలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించండి. బంధువుల రాక వల్ల మీ కార్యక్రమాల్లో అంతరాయం ఏర్పడుతుంది. వస్త్ర, బంగారు, వెండి వ్యాపారస్తులకు లాభదాయకంగా ఉంటుంది. మీరు చేసే కృషి వల్ల మీ ప్రతిభ వెలుగులోకి వచ్చి మంచి విజయం సాధిస్తారు. నిరుద్యోగులకు ఆశాజనకం.

**ధనుస్సు** : చిన్నతరహా పరిశ్రమలలోని వారికి వృత్తులలోని వారికి సంతృప్తి కానవస్తుంది. మధ్యవర్తిత్వం వహించుటవల్ల మాటపడతారు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. భాగస్వాముల మధ్య మనస్పర్థలు తలెత్తినా సమసిపోగలవు. కమ్యూనికేషన్స్, ఏజెన్సీ రంగాలలో వారికి సంతృప్తి కానవస్తుంది.

**మకరం** :పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి మార్పులే అనుకూలిస్తాయి. ప్రేమికులు ప్రతి విషయంలోనూ మితంగా వ్యవహరించడం క్షేమదాయకం. కోర్టు వ్యవహారాలు వాయిదాపడటం మంచిది. రాజకీయాలలోని వారు ప్రత్యర్థులు పెరుగుతున్నారని గమనించండి. నిర్మాణ పథకాలలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం** : ప్రింటింగ్ రంగాల వారికి శ్రమించిన కొలదీ ఆదాయం అన్నట్లుగా ఉంటుంది. ప్రయాణాల్లోను, వాహనం నడుపుతున్నపుడు మెళకువ వహించండి. ఇంటా బయటా ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటారు. ఒక వ్యవహారం నిమిత్తం పెద్దలతో సంప్రదింపులు జరుపుతారు. మీ సంతానం వైఖరి మీకు చికాకు కలిగిస్తుంది.

**మీనం** : మీరు తలపెట్టిన పనిలో ప్రోత్సాహం లభిస్తుంది. పత్రికా రంగంలో వారికి పురోభివృద్ధి కానవస్తుంది. సోదరీ, సోదరుల మధ్య అవగాహన కుదరదు. స్త్రీలకు తల, కళ్లు, నరాలకు సంబంధించిన చికాకులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ప్రశంసలు అందుతాయి. మీ శ్రీమతి ఇచ్చిన సలహా పాటించడం మంచిది.

## సంకీర్తన

# భక్తి వాఙ్మయంలో భజగోవిందం



క్షణక్షణం మానవ జాతి యావత్తు అశాంతితో కొట్టుమిట్టాడు తోంది. స్వార్థము, మోహము, తృష్ణ, డంభములతో నడిచే మానవ జాతికి సత్సాంగత్యము, భగవద్భక్తి మొదలైన ఆర్షధర్మములే ప్రశాంతిని చేకూర్చగలవు. శంకర భగవత్పాదులు అందించిన భజగోవింద స్తుతి భక్తివాఙ్మయములో అద్వితీయ మైనది. ధార్మిక ప్రబోధము, విష్ణుభక్తి ప్రేరకముఅగు ఈ స్తుతికిగల భక్తిప్రచారము అనన్యసామాన్యము. దీనికి మోహముద్గరమని నామాంతరము కలదు. ఈ స్తుతి పండితులనుండి పామరుల వరకూ జీవన సత్యాన్ని బోధిస్తుంది. దీనిని పఠించుటవలన, అందలి సారాన్ని కొంతలోకొంతైనా ఆచరించిన జన్మ ధన్యత నొందగలదు. ఈ స్తుతి ఛందములోను, పద్య శిల్పము లోను, భావగౌరవములోను పదముల పొందికలోను అత్యంత రమణీయమైనది. శంకర భగవత్పాదులు అపర శంకరావతారం కారణజన్ములు. 32 సంవత్సరములే జీవించినా శంకరులు ఆనాటి సాంఘీక, సామాజిక, ఆధ్యాత్మిక స్థితిగతులను సమూలాగ్రంగా సమీక్షించి, భారత జాతిని ఒక్క త్రాటిపై తెచ్చిన ఘనత వీరికే చెందుతుంది. హిందూ మతస్థులందరికీ, అన్ని శాఖలవారికి అనువుగా స్తోత్రరాజాలను రచించిన ఘనత ప్రప్రథమంగా శంకరులకే చెందుతుంది. మూడు పర్యాయములు భారతదేశ సంపూర్ణ యాత్రచేసి అద్వైత తత్వాన్ని ప్రతిపాదించిన మహనీయులు శంకర భగవత్పాదులు. నాలుగు చెరగులా నాలుగు శంకరాచార్య పీఠాలను స్థాపించి ఆధ్యాత్మిక ప్రతిపత్తి కల్పించిన పరివ్రాజకుడు శ్రీ శంకర భగవత్పాదులు. ఒక విధంగా భారతీయ జీవన విధానాన్ని దిశానిర్దేశనం చేసిన మహోన్నత వ్యక్తి శ్రీ శంకర భగవత్పాదులు. అసలు భజగోవింద స్తుతి రచించటానికి ఒక వృద్ధుడు కారణభూతుడు. వ్యాకరణ పాఠాన్ని వల్లెవేయటంవలన ప్రయోజనం లేదని గోవిందుని భజించుటయే ముఖ్యమని, అదే మానవ జన్మకు తరుణోపాయమన్ని భజగోవింద స్తుతిని అందించారు శంకర భగవత్పాదులు. మొదటి శ్లోకంలో భజగోవింద మూడుసార్లు అనటంలో పునరుక్తి దోషములేదనుట భాషాకోవిదుల అభిప్రాయం. విషయము అర్థమైన రీతిలో నివేదిం చటంలో ఔచిత్యమున్నది. మొదటిసారి దీక్షాగురువులు గోవింద పాదులవారిని స్మరించటం, రెండవసారి శ్రీమన్నారాయణు ని మూడవసారి తత్వభూతమైన స్వరూపాన్ని స్మరించారని వ్యాఖ్యానకారుల అభిప్రాయం. ఇక శ్లోకాల విషయానికి వస్తే అత్యాశలేని జీవితం. ఉన్నదానిలో సంతృప్తి చెందటం (మూఢ జహిహిధనాగమతృష్ణా), మోహాన్ని వదలి మానవీయంగా బ్రతుకుట నేర్చుకోవాలి (నారిస్త్యన భరనాభిదేశం), స్వజనులు వ్యవహరించేరీతి. మరణ సమయంలో భార్యాపిల్లలు భీతి చెందుట (యావత్పదనో నిరసతిదేహీ) వివరిస్తారు. అలాగే యదార్థతత్వాన్ని చింతన చేయాలి (కాతేకాన్తాకస్తే పుత్రః), నిస్సంగత్వం, నిర్మోహత్వం, నిశ్చలతత్వం, జీవనముక్తి హేతువు (సత్సంగత్వే నిస్సంగత్వం)గా స్వీకరిస్తూ ధనవన గర్వాన్ని వీడి శాశ్వతతత్వాన్ని పొందే ప్రయత్నం చేయాలి. (మాకురువన గర్వ) సజ్జన సాంగత్యంతోనే జన్మతరిస్తుంది (కాతేకాన్థానగత చింతా), బహుకృత వేషాలతో జీవిత వలయంలో చిక్కుకొని సత్యదర్శనాన్ని పొందటంలేదు. (జటిలో ముండిలుంచితకేశః) అంతేగాదు జ్ఞానవిహీనునికి గంగాసాగర గమనం ముక్తినందించదని (కురుతే గంగాసాగర గమనం) సర్వసంగ పరిత్యాగికి సుఖానుభూతి సులభతరమని (యోగరతోవా భోగరతోవా), నేనెవరినని ప్రశ్నించుకుంటే సంసార స్వప్నతుల్యమని (కస్త్వంకో అహంకుత ఆయాతః) బోధపడుతుంది. సమచిత్తుడవైతేనే పరమాత్మను పొందగలవు. (త్వయిమయిచ అన్యత్ర్యైకోవిష్ణుః), సమత్వభావన అలవరచుకుంటే (శత్రేమిత్రౌపుత్రౌ బంన్ధౌ), సో అహం తత్వాన్ని గ్రహించగలవు. (కామక్రోధంలోభం మోహం). అలాగే ధనార్జనవల్ల శుఖము కలుగదు (అర్థమనర్థం భారయ నిత్యం). చివరగా ప్రాణాయామం, జపతపాదుల వలన సత్యతత్వం బోధపడుతుంది.

(ప్రాణాయామం ప్రత్యాహారం). గురువు నాశ్రయించిన వానికి పరమాత్మ దర్శనం సులభతరవౌతుంది. ఎటొచ్చి వాటిని ఆచరణాత్మకం చేసినపుడే వ్యక్తి సంస్కారవంతుడు కాగలడు. ఇటువంటి జీవన సత్యగుళికలని మనిషి పుట్టుకనుండి మరణం వరకు అన్ని ఇతివృత్తాలని తత్వవిచారంగా 32 ఏళ్ళ వయస్సులో రచించటం శంకర భగవద్పాదులు, అవతార పురుషులని ఘంటాపథంగా చెప్పవచ్చు.

ఈ శ్లోకాలను పఠించాలి, అందలి మూలార్థాన్ని స్వీకరించి మానవ జన్మను సార్థకత చేసుకోవాలి. శంకరాచార్య రచించిన కనకధారా స్తవము, సౌందర్య లహరి ఇత్యాది రచనలు దైనందినంగా దీక్షాతత్పరులుగా పఠిస్తే సర్వకార్యసిద్ధి లభించుటయే గాక, మానసిక ప్రశాంతత సిద్ధించగలదు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# అయ్యన్న సోదరుల జన్మదినంతో ప్రజలకు మేలు

- 800 మందికి రక్తదానం - 2500 మంది ఇళ్ల పట్టా పంపిణీ
- రక్తదాన సేకరణ వాహనం, ఎన్టీఆర్ ఆరోగ్య సేవా వార్డులను ప్రారంభించిన మంత్రి అయ్యన్న, వైస్ ఛైర్మన్ సన్యాసిపాత్రుడు
- ఫోన్‌లో మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు


మంత్రి అయ్యన్నకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీమండల అధికారులు


మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న డిఎఫ్ఒ శేఖర్‌బాబు, ఏఎస్పీ రస్తోగి

నర్సీపట్నం : జిల్లాలోని సోమవారం పలువురు ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు వివిధ ప్రజాసంఘాల, పార్టీ నాయకులు, ఎంపిపిలు, జెడ్పీటీసీలు, పార్టీ నాయకులు అయ్యన్న సోదరులకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఏరియా ఆసుపత్రిలో మంత్రి తనయుడు రాజేష్ రక్తదాన శిబిరాన్ని పర్యవేక్షించారు. 400 యూనిట్ల రక్తం వచ్చింది. ఇంటి వద్ద అధికారులకు అయ్యన్న సతీమణి అల్పాహారం, ఆహార ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఒక వ్యక్తి ద్వారా అనేకులు మేలు జరగడమే ముఖ్యమని అందుకే రక్తదానం చేయాని కోరుతున్నానన్నారు మంత్రి. పేదలకు తీరని కలగా మారిన ఇంటి పట్టా ఒక్కొక్క దాని విలువ రూ.6లక్షలు ఉందన్నారను. వీటిని అమ్ముకోవద్దని విజ్ఞప్తి చేశారు. స్థానిక ఆర్డీవో కె.సూర్యారావు పంపిణిని పక్కాగా నిర్వహించారు. మంత్రి జన్మదిన వేడుకలతో పట్టణం కోలాహలంగా మారింది. ఏరియా ఆసుపత్రిలో సూపరిండెంటెంట్ సుధాశారదాతో పాటు వైద్యులు విజయశాంతిలు, సిబ్బంది అయ్యన్న సోదరులకు భారీ గజమాల వేసి సన్మానించారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలోనూ రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. అయ్యన్నకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఫోన్‌లో శుభాకాంక్షలు తెలిపారు.


రక్తదానం ప్రారంభంలో డాక్టర్ సుధాశారదా, విజయశాంతి తదితరులు


విజయభాను పేపరుని పరిశీలిస్తున్న మంత్రి తనయుడు రాజేష్


ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఫోన్‌లో అయ్యన్నకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

## పెద్దాపురంలో వినాయక నిమజ్జనోత్సవాలు

పెద్దాపురం: వినాయక నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా పెద్దాపురం పట్టణంలో ప్రతి వీధిలోను అన్నదాన సమారాధనలు నిర్వహించారు.

వాడ వాడలలో గల వినాయక ప్రతిమ నిమజ్జనం అనంతరం భక్తులు పెద్ద ఎత్తున భజనలు, వినాయక ప్రతిమలను ఊరేగింపులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలో ప్రధాన కూడళ్ళు అయిన వెంకటేశ్వర స్వామి గుడి సెంటరు, మున్సిపల్ సెంటరు, దర్గా సెంటర్లు, మరిడమ్మ అమ్మవారి గుడి సెంటర్ల వద్ద భారీ అన్నదాన కార్యక్రమం జరిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై వినాయకుని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు.

## కార్తీక మాస ఏర్పాట్లపై ప్రత్యేక సమీక్ష సమావేశం

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ స్వామివారి రత్నగిరిపై కార్తీక మాసంలో వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆలయ ఈవో ఈరంకి. జగన్నాధరావు ప్రత్యేక సమీక్ష సమావేశం సోమవారం తమ కార్యాలయంలో నిర్వ హించారు.

ఈ సమావేశంలో పి ఆర్వో తులారాముడు, ఆలయ అధికారులు,ప్రధాన అర్చకులు, వ్రత పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

## 59 మందికి కరాటే బిల్లులు


కొత్తవలస: విశాఖపట్టంలో జరిగిన కరాటే టెస్టు గ్రేడింగు టెస్టులో కొత్తవలసకు చెందిన 59 మంది విద్యార్థులకు కరాటే బిల్లులు వచ్చాయని కోచ్‌లు పి.శ్రీనివాస రాజు, కనకారావు తెలిపారు. ఈ పోటీలు విశాఖజిల్లా పురుషోత్తపురంలో గల బాలాజీ హైఫీల్స్ పాఠశాలలో జరిగాయి. కొత్తవలస, కొత్తసుంకరపాలెం, హాయినా, జామి మండలం, అలమండలో గల బాపూ హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.

ఈ బెల్టు టెస్టులు ఓకినాహ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ చీఫ్ కోచ్ జి. కనకరావు ఆధ్వర్యంలో జరిగాయి.

### వ్యవసాయ శాస్త్రవేత్తగా ఏబిఎం శిరీష

వేపాడ: మండల కేంద్రంలో మండల వ్యవసాయ అధికారిణిగా నిధులు నిర్వర్తిస్తున్న ఎబిఎం శిరీష తాజాగా వ్యవసాయ శాస్త్రవేత్తగా నియమితులయ్యారు. దీనిలో మండల వ్యవసాయ అధికారిణి ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఇక్కడ రైతాంగానికి అన్నివిధాల సేవలందించాల్సిన శిరీష ప్రతిభను గుర్తించిన ప్రభుత్వం విశాఖ జిల్లా, యలమంచిలి సమీపంలో గల కొక్కిరాపల్లి వ్యవసాయపరిశోధనా కేంద్రంలో శాస్త్రవేత్తగా నియమితులయ్యారు.

## పెదబడ్డేపల్లిలో నోటిగాళ్లు టీకాల వైద్య శిబిరం


నోటిగాళ్లు టీకాలు వేస్తున్న దృశ్యం

నర్సీపట్నం : నర్సీపట్నం మండలం పెదబడ్డేపల్లిలో పశువులకు నోటిగాళ్లు వ్యాధి రాకుండా పశువులకు వైద్య శిబిరం నిర్వహించి 120 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగింది. నర్సీపట్నం మండలంలో ఆగస్టు 25 నుండి చేపట్టిన ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు 492 ఆవులకు, 1186 గేదెలకు ఈ నోటిగాళ్లు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సీపట్నం అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్.గణేష్ మాట్లాడుతూ ఈ నెల 5న నగరం, 6న దుగ్గాడ, 18న వేములపూడి, 22న నీలంపేట, 23న యరకన్నపాలెం గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పాడి రైతులు ఈ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని, తమ ఆధార్ కార్డు చూపించి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

## రికవరీ పేరుతో సబ్సిడీ రుణాలను బ్రేక్

లక్కవరపుకోట: రికవరీ పేరుతో సబ్సిడీ రుణాలను ఇక్కడ బ్యాంకర్లు బ్రేక్ వేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్, ఎస్‌టి, బిసి, కాపు, మైనార్టీలకు ప్రతిఏటా రుణాలు ప్రకటిస్తున్నది. బ్యాంకర్ల బ్రేక్‌తో ఈ రుణాలు సకాలంలో అందడంలేదు. 2015-16 ఆర్ధిక సంవత్సరంలో బ్యాంకర్లు ఇక్కడ రుణాలు ఇచ్చారు. తదుపరి 2016-17 ఆర్ధిక సంవత్సరంలో బ్యాంకర్లు రుణాలు ప్రక్రియను సాగదీస్తున్నారే తప్ప ఇప్పటికి పూర్తి చేయలేదు. కొత్తగా ఈ ఏడాది రుణాలకు ప్రభుత్వం ప్రకటన చేసింది.

ఈ మండలంలో ఎస్‌సిలకు 36 యూనిట్లు, బిసిలకు 162 యూనిట్లు కాపులకు 20 యూనిట్లు మైనారిటీలకు 2 యూనిట్లు ప్రస్తుతం నిర్ణయించారు. వీటికి బ్యాంకర్లు లబ్దిదారులకు ఇంటర్లులు పూర్తి చేసారు. గత ఏడాది రుణాలు ఇప్పటి వరకు బ్యాంకర్లు ఇవ్వకపోవడంతో ఈ ఏడాది రుణాలపై లబ్దిదారులు పెదవివిరుస్తున్నారు. కాపు రాణాలకు సంబంధించి గత ఏడాది స్థానిక ఎపిజివి బ్యాంకు 10 మంది లబ్ధిదారులకు రుణాలను ఇవ్వడానికి ముందుకు రాలేదు. ఈ ఏడాది ఒక్కో యూనిట్ విలువ 2 లక్షల రూపాయలు. ఇందులో 50 శాతం గతం సబ్సిడీ. ప్రభుత్వ సబ్సడీ రుణాలపై స్థానిక ఎంపిడిఒ జి.వి రమణమ్మ మాట్లాడుతూ పాతవారు తీసు కున్న రుణాలు తిరిగి చెల్లించకపోవడం వలన ప్రక్రియ ఆలస్యంగా కొనసాగుచున్నట్లు చెప్పారు. వెంటనే రుణాలు చెల్లిస్తే కొత్తవారికి రుణాలు మంజురుకు అవకాశం ఉన్నదని చెప్పారు. రుణాల ప్రక్రియను వేగం చేయడానికి బ్యాంకర్లతో మాట్లాడుచున్నట్లు చెప్పారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీ కోసం కార్యక్రమం

### జాయింట్ కలెక్టర్ శ్రీకేష్ లఠ్కర్



విజయనగరం: ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీ కోసం కార్యక్రమం అని ఈ కార్యక్రమంల వచ్చే వినతులను నిర్ణీత వ్యవధిలోగా పరిష్కరించాలని జిల్లా అధికారులను జాయింట్ కలెక్టర్ శ్రీకేష్ లఠ్కర్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో మీ కోసం, జన్మభూమి, 1100, ముఖ్యమంత్రి వినతుల పరిష్కరంపై సమీక్షించారు. ఈ సందర్భంగా జె.సి. మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి తరచూ సిఎం డాష్ బోర్డు ద్వారా జిల్లాలో చేపడుతున్న వివిధ శాఖల ప్రగతిని, మీ కోసంలో వినతుల పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసు కుంటున్నారన్నారు. జిల్లా అధికారులు మీ కోసం కార్యక్రమంలో వచ్చే వినతులపై దృష్టి పెట్టి పరష్కరించాలన్నారు. వివిధ శాఖలలో పెండింగులోనున్న అవినీతికి సంబంధించిన ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించినప్పుడే అధికారుల పనితీరు తెలుస్తుందన్నారు. రెవెన్యూ శాఖలో 103, గృహ నిర్మాణ శాఖలో 66, సివిల్ సప్లయిస్‌లో 27, పంచాయితీరాజ్‌లో 26, ఉపాధి హామీ, గిరిజన సంక్షేమ శాఖ తదితర శాఖలలో ఎక్కువగా పెండింగులో ఉన్న మీ కోసం దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరిం చాలన్నారు. మీ కోసం వెబ్‌సైట్‌లో అర్జిలను పరిష్కరించడానికి జిల్లా అధికారులకు అవగాహన కొరకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను ద్వారా అర్జిలను పరిష్కరించడంతో మెలుకువలను జె.సి. వివరించారు. మీ కోసం వచ్చే వినతులలో రాష్ట్రస్థాయి పరిష్కరించవలసినవి వుంటే అర్జిలను హెచ్.ఒ.డి.లను పంపే విధానంపై అవగాహన పర్చారు. ఈ సమావేశంలో జె.సి. -2 నాగేశ్వరరావు, డిఆర్వో కె.ఎస్.రాజ్‌కుమార్, కె.ఆర్.ఆర్.సి. ప్రత్యేక ఉప కలెక్టర్ శ్రీలత, పార్వతీపురం డిఆర్వో సుదర్శన దొర, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ జెడిలు లీలావతి, డా. సింహాచలం, జిల్లా పర్యాటక శాఖాధికారి అనిత, బిసి సంక్షేమాధికారి ఖుష్బు కొఠారి, ఎల్‌డిఎం గురవయ్య, చేనేత శాఖ ఎడి పెద్దిరాజు, జిల్లా మైనార్టీ అధికారి, జడ్పీ డిప్యూటి సి.ఇ.ఒ శ్రీదర్ రాజు, డిసి హెచ్ఎస్. డా.జి. ఉషశ్రీ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జగదీష్‌ని అభినందిస్తున్న జెడ్పీ ఛైర్‌పర్సన్



అనకాపల్లి : విశాఖ రూరల్ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేసిన, బుద్ధ నాగ జగదీశ్వరావును జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్, లాలం భవానీ భాస్కర్ అభినందించి, క్షేత్ర స్ధాయిలో పార్టీని బలోపేతం చేయాలని, సూచించారు.

## సింహాచలేశుని దర్శించుకున్న ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ

సింహాచలం : సింహాద్రిపై కొలువై ఉన్న వరాహలక్ష్మి నరసింహ స్వామివారిని ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ మల్లిఖార్జునరావు. ఐఎఫెస్ దర్శించుకున్నారు . వీరికి ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారరులు ఎంవికే ఆచార్యులు ఆర్వివిఎస్ ప్రసాద్ పూలమాల వేసి ఆహ్వానం పలికారు. అర్చక స్వాములు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వీరు కప్పస్థంబం ఆలింగనం చేసుకుని వేద నాదాల మద్య బేడా ప్రద క్షణ చేశారు. స్వామివారికి తమ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. ఆలయ పర్యవేక్షకులు రామకృష్ణ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి ప్రసాదాలను అందజేశారు.

### ఉపాధి హామీ రాష్ట్ర బృందం నేడు రాక

కొత్తవలస: మండలంలో జరిగిన ఉపాది హామి పనులను పరిశీలించడానికి రాష్ట్ర బృంధం మంగళవారం పర్యటిస్తారని ఉపాధిహామి ఎపిఒ రత్నమాల సోమవారం తెలిపారు. ఫైల్స్ అని స్టెంమ్స్ పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.

## మీ కోసం (ప్రజావాణి) కార్యక్రమానికి అనుహ్య స్పందన

విజయనగరం: ప్రతి సోమవారం స్థానిక జిల్లా కలక్టరు కార్యాలయంలో నిర్వహిస్తున్న మీ కోసం (ప్రజావాణి) కార్యక్రమానికి ప్రజలు నుండి అనుహ్య స్పందన లభిస్తోంది. మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జిల్లా కలక్టరు వివేక్ యాదవ్ పదవీ బాధ్యతలు చేపట్టిన నుండి డయల్ యువర్ కలక్టరు, మీ కోసం కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. సోమవారం మీ కోసం కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు వచ్చి వందలాది వినతులను జిల్లా యంత్రాంగానికి అందజేసారు. కలక్టరేటు ఆడిటోరియంలో జరిగిన మీ కోసం కార్యక్రమంలో జిల్లా కలక్టర్ వివేక్ యాదవ్, జాయింట్ కలక్టర్-2 కె.నాగేశ్వరావు, డిఆర్ఒ కె.సాల్మన్ రాజ్‌కుమార్ స్వంయగా పాల్గొని పలు ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి వినతులను స్వీకరించారు. పెన్షన్లు కొరకు వినతులు, గృహాల మంజూరు కొరకు వినతులు, మరుగుదొడ్ల మంజూరు, బిల్లులు చెల్లింపులపై వినతులు, ఇతర సమస్యలపై వినతులు ఆదేశించారు. మీ కోసం కార్యక్రమంలో గృహాలు, రేషన్ కార్డులు, రెవెన్యూ అంశాలు, భూ వివాదాలు, మరుగుదొడ్లు, వ్యవసాయ, ఉపాధిహామి - జాబ్ కార్డులు జారీ, వృద్దాప్య, వికలాంగ పించన్ల మంజూరు,ఇతర సమస్యలకు సంబందించిన విజ్ఞాపనలపై పరిష్కారానికి కలక్టరు వివేక్ యాదవ్ సంబంధిత అధికారులకు వెంట వెంటనే ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా కలక్టరు మీ కోసం కార్యక్రమంలో వచ్చే వినతులపై జిల్లా అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఇఒ వెంకటరావు, హౌసింగు పిడి రమణమూర్తి, లీలావతి, డా. సింహాచలం, ఉద్యానశాఖ డిడి లక్ష్మీనారాయణ, ఎడి శ్రీనివాసరావు, ఎ.ఇ. రాబర్ట్స్, సునీల్ రాజ్ కుమార్, ఎస్.సి., బి.సి కార్పోరేషన్ ఇడిలు రాజు, నాగరాణి, సర్వే ఎ.డి. గోపాలరావు, డి.ఇ.ఒ అరుణకుమారి,పి.ఒ. లక్ష్మణరావు, డా.పద్మజ, డా. ఉషశ్రీ, బి.సి. సంక్షేమాధికారి ఖుష్బు కఠారి కుమారి,ఎ.డి. పైడిరాజు, ఎ.డి. సత్యనారాయణ, ఎల్.డి.ఎం. గురవయ్య పాల్గొన్నారు.

## రత్నగిరిపై పలు అభివృద్ధి పనులకు పాలకమండలి ఆమోదం

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి రత్నగిరి కొండపై ప్రకాష్ సదన్ నందు ఆదివారము జరిగిన పాలక మండలి సమావేశంలో చైర్మెన్ శ్రీ ఐవి రోహిత్ అధ్యక్షతన పాలక మండలి పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలియజేసారు.ప్రస్తుతం ప్రసాదము తయారీ విభాగంలో ప్యాకింగ్ కమీషన్ పద్ధతిపై పని చేస్తున్న ప్యాకర్లలో 58 మందికి ప్రస్తుతం చెల్లిస్తున్న ప్యాకెట్ ఒక్కంటికి 0-50పైసలు నుండి పెంపుదల చేయు విషయముపై పరిశీలన చేసి తగు తీర్మానం చేయుట, కొండపై వివాహములు నిమిత్తము అడ్వాన్స్ తీసుకొన్న భక్తులకు అనివార్యమైన కారణములవలన వివాహములు రద్దు పరచుకొను సమయములో 50%తిరిగి చెల్లించుటకు ధర్మకర్తల వారు పాలక మండలి సభ్యులు పరిశీలించ ఆమోదము తెలుపుటకు, 200రూ.లు వ్రత మండపము ముందు భాగమున జిఐ ప్రొఫైల్ షీటు షెడ్డు ఏర్పాటు చేయుటకు తయారు కాబడిన అంచనా ల 9,95,000 రూ.లు ఆమోదము నిమిత్తము ఎజెండా సమర్పించుటకు మరియు గోశాల బయట ప్రక్కన ఎసి షీటు షెడ్డు నిర్మాణం చేయుటకు డిఎస్ఆర్ కొనస్ట్రాక్షన్స్ లోయస్టు టెండర్ రేటు ఇసివి విలువ 7,80,067 రూ.లు కంటే 20.05% తక్కువ 5,84,972 రూ.లు ఆమోదం నిమిత్తము తీర్మానం, గోశాల లోపల ప్రక్క ఎసి షీటు షెడ్డు నెం1 నిర్మాణం చేయుటకు జరిగిన టెండర్లు నందు డిఎస్ఆర్ కొనస్ట్రాక్షన్స్ లోయర్ టెండరు ఇసివి విలువ 7,57,912 రూ.లు కంటే 25.05%తక్కువ 5,68,358 రూ.లు ఆమోదం తెలుపుటకు ముఖ్యంగా అన్నదాన భవన నిర్మాణం చేయుటకు లతయారు కాబడిన అంచనా 13,50,00, 000 రూ.లు ఆమోదం నిమిత్తము ఎజెండా సమర్పించుట, వ్రత మండపాలలో సౌండ్ రికార్డింగ్ ఎక్యూప్ మెంట్ సిసి కెమెరాల ద్వారా చేయుటకు సామగ్రి ఏర్పాటు 94,170 రూ.లు ఆమోదం అదేవిధంగా సత్యగిరి కొండపై 138 గదుల సత్రము నిర్మాణము కొరకు 16 కోట్లు రూపాయలతో ఆమోదము తదితర అంశాలపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో ఈవో ఈరంకి. జగన్నాధరావు, పిఆర్వో తులా.రాముడు, ఎఇవో ప్రసాద్, వైయస్ఆర్ మూర్తి, సిహెచ్.రాంమోహన్ రావు, పాలక మండలి సభ్యులు యడ్ల. బేతాళుడు,మట్టే.సత్య ప్రసాద్,కొత్త.కొండబాబు,సత్తి. దేవదానరెడ్డి, అవసరాల.వీర్రాజు, యనమల.రాజేష్, యం. యస్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**IN THE HONOURABLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM**
**E.P.No.34/2017 in O.S.No.84/2013**

**Between :**
**Smt. Rohini V.Ganti, being represented by her GPA Holder Vedula Venkata Rama Jagannadha Rao**
**...Decree Holder**
**And:**
**Kum.Ravanam Durga Raghava Deepthi & others**
**...Judgment Debtors**
**To**
**JDr.No.3: Kum.RAVANAM MOUNICA DEVI, D/o.R.Bala Krishna, Hindu, aged 23years, residing at D.No.50-99-9, TPT Colony, Seethammadhara, Visakhapatnam 530 013.**

**RULE 22 NOTICE**

Take notice that the above named Decree Holder has filed the above EP against you for registration ground floor of the EP schedule Property. You are hereby summoned to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the EP on **22.09.2017 at 10.30A.M** In default of your appearance on that day the matter will be heard and determined in your absence.

**KODURI SREENIVASA RAO**
**Smt. SIVA KUMARI JALADI**
**Advocates,**
**S-2, Bharat Apartments,**
**Behind Eenadu,**
**Seethammadhara,**
**Visakhapatnam.**
**Mobile No.98851 666648**

Visakhapatnam,
Dt.02.09.2017

**మహారాజశ్రీ ప్రిన్సిపాల్ జిల్లా జడ్జి కోర్టు, విశాఖపట్టణం**
**G.O.P No:733/2017**

**Between:**
వాడమొదుల పైడమ్మ
**Rep By:** వాడమొదుల సాయికుమార్ ...పిటీషనర్
**And**
**-NIL-** ...రెస్పాండెంట్స్

**జనరల్ నోటీసు**

యిందుమూలంగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా ఇందలి మానసిక వికలాంగురాలు, అవివాహితురాలు అయిన వాడమొదుల పైడమ్మకు విశాఖపట్టణం పోర్టు ట్రస్టు వారి నుండి రావలసిన **FAMILY PENSION** రాబట్టు నిమిత్తం మరియు ఇందలి పిటీషనర్‌కు ఆమె సోదరుడు అయిన వాడమొదుల సాయికుమార్ గార్డియన్‌గా ఉండుటకు అనుమతిని ఇవ్వవలసినదిగా యీ పిటీషన్ దాఖలు చేయడమైనది.

కావున యీ విషయంపై ఎవ్వరికైనా ఏ విధము అయిన అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టు వారి ఎదుట వారు కాని, వారి యొక్క న్యాయవాది ద్వారా **తేది 22-09-2017ని ఉదయం 10:30 ని॥లకు** హాజరు అయి వారికి ఏ విధమయిన అభ్యంతరములు ఉన్నచో వారి అభ్యంతరములు తెలుపగలరు. ఎటువంటి ఆక్షేపణలు లేని యెడల శ్రీ పై కోర్టు వారు శ్రీ వాడమొదుల సాయికుమార్‌ను సదరు పిటీషనర్ వాడమొదుల పైడమ్మ గారికి గార్డియన్‌గా నియమించెదరు.

**( శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)**

విశాఖపట్నం
04-09-2017

**T.Partha Saradhi**
**Y.Chinnayya Dora**
**Advocates**
**Visakhapatnam.**

# రెండో రోజుకు చేరిన రిలేనిరాహార దీక్ష

తాళ్లరేవు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటనపై దళిత సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్ష రెండోరోజుకు చేరుకుంది. విగ్రహ ధ్వంసం కేసులో నిందితులను తక్షణం అరెస్టుచేయాలని కోరుతూ 216 జాతీయ రహదారిలో సుంకరపాలెం శ్రీరవి జూనియర్ కళాశాల ఎదుట వివిధ దళిత సంఘాల నాయకులు, వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు రిలేనిరాహారదీక్షలో కూర్చున్నారు. వీరికి సంఘీభావంగా పలు సంఘాలకు చెందిన నాయకులు ఈ శిబిరంలో పాల్గొని విగ్రహం ధ్వంసంచేసిన నిందితులను అరెస్టు చేయాలని కమిటీ, సభ్యులతో సంప్రదించకుండ రాత్రికిరాత్రే కూల్చిన విగ్రహం స్థానంలో కొత్తవిగ్రహం ఏర్పాటుచేసిన డిఎస్పి వెంకటేశ్వరరావును తక్షణం విధుల నుండి సస్పెండ్‌చేయాలని కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, ఐ పోలవరం ఎస్ఐ క్రాంతి కుమార్‌ను సస్పెండ్‌చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ ఆందోళన పక్కదోవ పట్టడానికి కొందరు తప్పుడుగా వ్యవహరిస్తూ సంఘీభావం తెలిపినవారిని అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. దీనికి బాధ్యులైనవారిని శిక్షించేవరకు ఈ ఆందోళన కొనసాగుతుందని నిర్వాహకులు కాశీ లక్ష్మణస్వామి, జి. ప్రసాద్, డి. జగదీశ్వరరావు, డి.పవన్‌కుమార్, పి. కొండబాబు, వి. ఏడుకొండలు, వేణుగోపాల్ తదితరులు ఈ దీక్షను పర్యవేక్షించారు. 144 సెక్షన్ అమల్లో ఉండటం పోలీసుల మోహరింపుల మధ్య ఈ ఆందోళన కొనసాగుతుంది. రూరల్ సిఐ పవన్‌కిషోర్, అమలాపురం డిఎస్పి. ఎవిఎల్. ప్రసన్‌కుమార్, అమలాపురం సిఐ దేవకుమార్, కోరంగి ఎస్ఐ సుమన్, ప్రత్యేకపోలీసు సిబ్బంది, రెవెన్యూశాఖ ఆర్ఐ కె. వర్మ, తదితరులు రిలే నిరాహారదీక్ష వద్ద బందోబస్తుకు ఉన్నారు.

**దీక్షకు సంఘీభావం తెలిపిన మంత్రి మల్లాడి**

శ్రీ రవి జూనియర్ కళాశాల వద్ద విగ్రహ ధ్వంసం నిందితులను అరెస్టుచేయాలని దళిత సంఘాలు చేపట్టిన రిలే నిరాహారదీక్ష వద్దకు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు దళిత సంఘ నాయకులతో తరలివెళ్ళి సంఘీభావం తెలిపారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన ప్రదేశాన్ని పరిశీలించేందుకు వెళ్ళినప్పుడు కొందరు యువకులు, వ్యతిరేకులు మల్లాడి గో బ్యాక్ అంటూ నినాదాలు చేయడంతో కమిటీ సభ్యులు వారిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. కమిటీ సభ్యులను సంప్రదించకుండా ధ్వంసం చేసిన విగ్రహం స్థానంలో కొత్త విగ్రహం పెట్టడం పోలీసుల తప్పిదమని దీనికి బాధ్యులైన వారిని అరెస్టు చేసేవరకు చేపట్టిన దీక్షకు తన సంపూర్ణమద్ధతు ఉంటుందన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసంచేయడం యావత్తు జాతీని అవమానించడమే అని అటువంటి తప్పిదాలకు పాల్పడినవారిపై కఠినచర్యలు తీసుకోవాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు త్వరితగతిన దర్యాప్తుచేసి వారిని శిక్షించాలన్నారు. కొందరు వ్యతిరేకులు ఈ దీక్షను భగ్నంచేసేందుకు కుట్రలో భాగంగానే నిరసన తెలియచేస్తున్నారన్నారు. దీక్షకు మద్ధతు పలికేవారిని స్వాగతించడం నేర్చుకోవాలన్నారు. కొందరు వ్యతిరేకులు దీక్షా శిబిరం వద్ద ఉండి తప్పుడు సలహాలు ఇస్తు పక్కదోవ పట్టించేందకు ప్రయత్నిస్తున్నారని కొందరు బహిరంగంగానే ఆరోపణలుచేశారు. గో బ్యాక్ అనడం కొందరు చేసిన తప్పుకు నిర్వాహకులు మంత్రిని క్షమించాలని కోరారు. తెలియకచేసిన తప్పిదాలను స్వీకరించవద్దని దీక్షా శిబిరం వద్దకు రావడం ఎంతో బలం ఇచ్చిందన్నారు.

ఈ దీక్షా శిబిరంలో పాల్గొన్నవారు. ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కొండేపూడి శ్యాం, మాలమహనాడు జాతీయ నాయకులు మంగరాజు, ఎఐఎంఎస్ నాయకులు తాడి బాబ్జి, సిపిఎంఎల్ నాయకులు పి. చంద్రం, దళిత హక్కుల పోరాట నాయకులు ప్రభాకర్, కులవివక్షత పోరాట నాయకులు ఎం. రాజశేఖర్, జడ్‌పిటిసిలు నాగిడి నాగేశ్వరరావు, పి. రామలక్ష్మి, ముమ్మిడివరం వైఎస్ఆర్ ఇన్‌ఛార్జి పి. బాలక్రిష్ణ, పలువురు నాయకులు తదితరుల పాల్గొన్నారు.

# ఉమాశ్రీదేవికి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా రాష్ట్ర స్థాయి అవార్డు

కాకినాడ: 2017సంవత్సత్సరం రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మకమైన ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు రాష్ట్రవిద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాస్ చేతులమాదుగా బచ్చు ఉమాశ్రీదేవి అందుకున్నారు.పెదపూడి మండలం గొల్లల మామిడాడ శివారు లక్ష్మీనర్సాపురం హరిజనవాడ ఎలిమెంటరీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న ఉమాశ్రీదేవి విద్యార్థులకు క్రమ శిక్షణ తో విద్యాబుద్దులు నేర్పించడమేకాక తన సొంత ఖర్చులతో విద్యార్థులకు కావలసిన అవసరాలను సమకూర్చడంలో శ్రీదేవి ముందుండేవారు.విద్యార్థులకు చదువు పట్ల ఆశక్తి రేకెత్తించేందుకు ఆమె చేసిన కృషి ఎనలేనిదని గ్రామస్థులే చెబుతున్నారు. అలాగే విద్యార్థులకు విజ్ఞానాం, వినోదాన్ని అందించేందుకు పలు చారిత్రాత్మకమైన ప్రదేశాలకు తీసుకొనివెళ్ళి వాటిని వివరించేవారు.1997లో ఉపాధ్యాయ వృత్తిలో చేరిన ఉమ 2012లో ఎల్ఎన్‌పురం పాఠశాలలోఉపాధ్యాయురాలుగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుండి విద్యార్థుల హాజరుశాంతం పెంచడంతో పాటు పాఠశాల అభివృద్ధికి శక్తి వంచనలేని కృషి చేసారు.దీనిలో భాగంగా అదనపు తరగతి గదులు, మరుగుదొడ్ల నిర్మాణంలో కూడా ఈమెతన వంతు సహాయ సహకారాలు అందించారు.ఉమాశ్రీదేవి జూన్3న సావిత్రిబాయిపూలే రాష్ట్ర ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలుగాను,డా.బిఆర్ అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు,పడాల చారిటబుల్‌వారి సద్గురు పురస్కారాలు ఈమె సొంతం చేసుకున్నారు.

ఉత్తమ సేవలకుగాను అవార్డును అందుకొన్న శ్రీదేవిని జిల్లా విద్యాశాఖాధికారి అబ్రహం, సహచర ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.

## కలెక్టర్ గారూ మాపాఠశాలలో మాస్టారును నియమించరూ...

కాకినాడ: టేకుమూడి ఎలిమెంటరీ స్కూల్‌కు మాస్టారును నియమించాలని సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు.కాజులూరు మండలం ఉప్పుమిల్లిశివారు టేకుమూడివారిపేట పాఠశాలలో సుమారు 25మంది విద్యార్థులు ఉండగాఅక్కడ పనిచేస్తున్న మాస్టారును తీసివేసారని దీనితో చిన్నారులు చదువు కోవడానికి చాలా ఇబ్బందులు పడవలసి వస్తుందన్నారు.ప్రక్క గ్రామంలో సుమారు2.5కిలో మీటర్ల దూరంలో ఉన్న పాఠశాలలో చిన్నారులను చేర్పించడంతో కాలినడకన వెలుతుంటే మార్గం మద్యలో కుక్కలు, కోతులు దాడిచేసి గాయపరుస్తున్నాయన్నారు.వాటికి భయపడి పిల్లలు పాఠశాలకు వెళ్ళడం లేదన్నారు.దీనిపై ఎన్నిసార్లు నాయకులకు అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తంచేశారు.ఇకనైనా కలెక్టర్ గారు స్పందించి మాస్టారును నియమించాలన్నారు.ఈ ధర్నా కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్దులు,తల్లిదండ్రులు గ్రాస్తులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ కార్తికేయ మిశ్రాకు వినతి పత్రం సమర్పించారు.

## కుంగ్ ఫూ లో గ్రాండ్ చాంపియన్ షిప్ సాదించిన శ్రీ సంహిత విద్యార్థి

రావులపాలెం: స్థానిక శ్రీ సంహిత జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న జొన్నాడ గ్రామానికి చెందిన పత్తి నానిబాబు విజయవాడ లో ఆదివారం నికేన్ మాంక్స్ కుంగ్ ఫూ ఆద్వర్యంలో ఏడు జిల్లాల పరిదిలో జరిగిన కుంగ్ ఫూ పోటీలలో ఓవరాల్ గ్రాండ్ చాంపియన్ షిప్ సాదించినట్లు కళాశాల సెక్రటరీ ఎ.దినేష్ బాబు, ఎ.ఓ రాజ్‌కుమార్ రాజు, ప్రిన్సిపాల్ జి.డి.శ్రీనివాసరెడ్డి తెలిపారు.తమ కళాశాల విద్యార్థులు పరిక్షా ఫలితాలలో జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాదించడమే కాక స్పోర్ట్స్ లో కూడా ప్రతిభ కనపర్చడంపై వారు ఆనందం వ్యక్తంచేసారు. ఈ సందర్భంగా వారితోపాటు కె.వెంకటేష్, కె.సత్తిబాబు, అధ్యాపకులు, విద్యార్థులు ఘనత సాదించిన నానిబాబు ను అభినందించారు.

# ఘనంగా హాస్టల్ డే

యానాం : ఆదిద్రావిడ శాఖ ద్వారా నిర్వహిస్తున్న బాలబాలికల వసతిగృహాల వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సోమవారం సాయంత్రం స్థానిక ఎస్‌సి బాలిక వసతిగృహంలో హాస్టల్స్ వార్షికోత్సవంలో డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి, జ్యోతి ప్రజల్వన చేసి పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యంగలో పొందుపరిచిన హక్కులను అందరూ సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఉన్నత లక్ష్యాలను సాధించినప్పుడే ఆయన ఆశయాలకు నాంది పలుకతారన్నారు. ఆయన స్ఫూర్తిని, పట్టుదలను ఆదర్శంగా తీసుకొని ఎదగాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరావు, విద్యాశాఖ అధికారి కాలే సాయినాథ్, ఆదిద్రావిడశాఖ అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అయ్యన్నపాత్రుడి జన్మదిన వేడుకలు



విశాఖపట్నం : మంత్రి అయ్యన్నపాత్రుడి జన్మదినం సందర్భంగా ఎం.వి.వి.ఎస్. మూర్తి సిరిపురం తన బంగళాలో ఉదయం 10 గంటలకు పార్టీచిహ్నం కలిగిన పసుపురంగు భారీ కేక్‌ను కార్యకర్తలతో కలిసి కట్‌చేసి వేడుకలు చేసుకున్నారు. అనంతరం కార్యకర్తలకు స్వీట్స్ పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి అర్బన్‌జిల్లా అధికారి ప్రతినిధి సనపల పాండురంగారావు, కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మినేని మోహనరావు, ఉపాధ్యక్షుడు మూలరాము, బిసి నాయకులు పేడాడ సత్యనారాయణ, సంఘసేవకుడు, మాజీ కార్పొరేటర్ వానపల్లి రవికుమార్, టిడిపి నాయకులు కె.కె. రాజు, ఎస్సీ సెల్ ప్రదానకార్యదర్శి జాన్, ఆర్గనేజింగ్ సెక్రటరీ దాసన్న సత్యనారాయణ, తెలుగుయువత నాయకులు బాబా, కె. సురేష్ మరియు అధికసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఆయ్యన్న జన్మదిన వేడుకలు



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖామాత్యులు చింతకాయల ఆయ్యన్నపాత్రుడు జన్మదినం పురస్కరించుకొని గ్రేటర్ విశాఖ 28వ వార్డు నుంచి తెలుగుదేశం పార్టీ మాజీ ఆర్బన్ జిల్లా అధికారి ప్రతినిధి విల్లూరి డాక్టర్ చక్రవర్తి మరియు ఆయన సతీమణి విల్లూరు తిరుమలదేవి మరియు మహిళా కార్యకర్తలు విశాఖ నుండి ఆయ్యన్న జన్మస్థలం నర్సీపట్నంకు బయలుదేరి అక్కడ ఆయ్యన్నతో కేక్ కట్‌చేయించి అయన్ను దుశ్శాలవాతో సత్కరించి, పుష్పగుచ్చం అందచేశారు.

ఈ సందర్భంగా వర్డు తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తెలుగుయువత కార్యదర్శి కె.రవి, ఎస్. మాధవి, జి. సత్య, బి. సబిత, శర్మ మరియు పెక్కుమంది మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయానికి ప్రజలు సహకరించాలి

**- మంత్రి మల్లాడి**

యానాం : ఈ నెల 6వ తేదీన యానాం నియోజకవర్గంలో విద్యుత్ సరఫరా ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అంతరాయం కలగనున్నదని దీనికి ప్రజలు సహకరించాలని మంత్రి మల్లాడి ఒక ప్రకటనలో విజ్ఞాప్తిచేశారు. కాకినాడ ప్రతాప్‌నగర్, విద్యుత్ ఉపకేంద్రం వద్ద యానాం విద్యుత్ పైప్‌లన్‌పై నిర్వాహణ మరియు కొత్త పరికరాలు అమర్చుట కొరకు 6వ తేదీన యానాంలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరగుతుందన్నారు. కావున యానాం ప్రజలు అన్ని అత్యవసర విభాగాలకు తగిన ఏర్పాట్లుచేసుకోవాలని ఆయన కోరారు.

**నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల నిర్మాణం**

కనకాలపేట గ్రామంలో యానాం విద్యుత్ శాఖ ద్వారా రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు నిర్మించనున్నారు. పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాది క్రిష్ణారావు కృషితో రూ. 10,28,000 వ్యయంతో పాత ఐటిఐ వద్ద మరియు రూ. 10 లక్షల వ్యయంతో జంబాడువ రాజుబాబు కాలనీ, ధనలక్ష్మి కాలనీలకు మరియు పరిసర ప్రాంతాలకు లోవోల్టేజి సమస్యను పరిష్కరించడానికి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల నిర్మించడం జరిగింది.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా "బాపూజీ"

ఆలమూరు :- మండల పరిధి మూలస్థానం అగ్రహారం గ్రామంలో మోడల్ ప్రాథమిక పాఠశాల స్పెషల్ గ్రేడ్ టీచర్‌గా పనిచేస్తున్న కె.వి.ఆర్. బాపూజీని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయినట్లు ఎంపిడిఓ నాతి బుజ్జి తెలిపారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు. ఈ నెల 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కాకినాడలో నిర్వహించే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఈ అవార్డును అందుకుంటారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బాపూజీని పదవీ విరమణచేసిన మండల విద్యాశాఖాధికారి ఐ.రాజేశ్వరరావు, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు వై.వి.వి.రమణ, పి.వి.వి.జి.ఎస్.ఎన్.మూర్తి, అడపా శ్రీనివాసు, ఎమ్.రాజగోపాల్, జి.యస్.చక్రవర్తి, జి.వీరబ్రహ్మం, పి.వెంకట్రావు, కర్రి సాయిలు అభినందనలు తెలిపారు.

## పురుగులమందు త్రాగి వృద్ధుడు మృతి

ఆలమూరు :- మండల పరిధి పెనికేరు గ్రామానికి చెందిన వనచర్ల వీరన్నశెట్టి (70 సం॥లు) తన మనుమరాలికి ద్వారపూడి అయ్యప్పస్వామి ఆలయంలో పటికిబెల్లం తులాభార కార్యక్రమానికి తన కుమారుడు తనను పిలువలేదని మనస్తాపంతో గత నెల 31వ తేదీ మధ్యాహ్నం 1గంట సమయంలో పెరట్లో నేరేడు చెట్టుకి కొట్టగా మిగిలిన పురుగులమందును సేవించాడు. దీంతో వాంతులు అవ్వగా వైద్యం నిమిత్తం ఆలమూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా మరింత మెరుగైన వైద్యం కొరకు అక్కడ నుండి రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం ఉదయం 10 గంటలకు మృతిచెందినట్లు మృతుని కుమారుడు వనచర్ల గోవిందరాజు యిచ్చిన ఫిర్యాదు మేరకు ఆలమూరు పోలీసులు కేసు నమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## గల్లంతైన మృతదేహం లభ్యం

రావులపాలెం: రావులపాలెంకు చెందిన లింగోలు సాయి (19) ఆదివారం వినాయక నిమజ్జనం సందర్భముగా బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట బొబ్బర్లంక ముక్తేశ్వరం పంట కాలువలో పడి గల్లంతైన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సాయి సూరంపాలెం, ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజిలో మొదటి సంవత్సరం బిటెక్ చదువుచున్నాడు. సమాచారం తెలుసుకున్న శాసన మండలి ఇన్‌చార్జి చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం సంఘటనా స్థలానికి చేరుకొని రావులపాలెం ఎస్సై సిహెచ్. విద్యాసాగర్ నుండి వివరాలు తెలుసుకొని గల్లంతైన విద్యార్థి కోసం వలలు, గజ ఈతగాళ్ళతో గాలింపు చర్యలు చేపట్టాలని సూచించారు. సాయి మృతదేహం సోమవారం కొత్తపేట బోడిపాలెం వంతెన వద్ద ఆక్స్‌ఫర్డ్ స్కూలు సమీపంలో లభ్యమైనట్లు ఎస్సై సిహెచ్ విద్యా సాగర్ తెలిపారు. దీనిపై కొత్తపేట ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.

# దేశాభివృద్ధికి మౌళిక వసతుల కల్పన ఎంతో అవసరం

గాజువాక: భారత దేశం అభివృద్ధి మార్గంలో నడవాలంటే మౌళిక వసతుల కల్పన అత్యంత అవసరమని జాతీయ సేవాపథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్.భాగ్యలక్ష్మి పేర్కోన్నారు. శుక్రవారం ఇండియన్ మారిటైమ్ యూనివర్శిటి విశాఖ పట్నం క్యాంపస్‌లో బి.టెక్ ద్వితీయ సంవత్సర విద్యార్దులకు సామాజిక చైతన్య కార్యక్రమాలలో భాగంగా "దేశాభివృద్ధి-మౌళిక వసతుల కల్పన" అనే అంశంపై బృందచర్చను ఆమె ప్రారంభిస్తూ రహదారులు, రైల్వేమార్గం, విమానాశ్రయాలు, ఓడరేవులు, విద్యుత్తుత్పత్తి, బ్రిడ్జిలు, బహుళార్ధక సాధన ప్రోజెక్టులు, సాంకేతిక సమాచార వ్యవస్థలు సక్రమంగా ఉంటేనే ఏ దేశమైన అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఈ మౌళిక సదుపాయాల కల్పన వలన విదేశీ పట్టుబడులు వస్తాయని, దేశం పారిశ్రామికంగా, సాంకేతికంగా అభివృద్ధిని సాధిస్తుందని అన్నారు. సంపద సృష్టికి, పేదరిక నిర్మూలనకు మౌళిక వసతులు కల్పనపై ప్రభుత్వాలు దృష్టిపెట్టాలని అన్నారు.

అనంతరం విద్యార్థులు బృందాలుగా ఏర్పడి 'మౌళిక వసతుల కల్పన-ఆవశ్యకత' 'మౌళికవసతుల కల్పనలోని సమస్యలు-పరిష్కారాలు', 'మౌళిక వసతుల కల్పన-స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానం', 'మౌళిక వసతుల కల్పనలో ప్రభుత్వాలు, ఉన్నత విద్యాసంస్థల పాత్ర' తదితర అంశాలపై చర్చలు జరిపి, తమ అభిప్రాయాలను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, క్యాంపస్ డైరెక్టర్ యు.ఎస్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయాభివృద్ధికి కృషి చేస్తా - ఆత్మ ఛైర్మన్ వీర్రాజు చౌదరి

ఆలమూరు :- రైతులు, అధికారులు సమన్వయంతో వ్యవసాయాభివృద్ధికి పాటుపడతామని ఆత్మ కమిటీ ఛైర్మన్ నూనె వీర్రాజు చౌదరి అన్నారు. స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు కార్యాలయంలో సోమవారం ఆత్మ కమిటీ నూతన కార్యవర్గం పదవీ బాధ్యతలు చేపట్టారు. నూతన ఛైర్మన్‌గా ఎంపికయిన నూనె వీర్రాజు చౌదరి మాట్లాడుతూ రైతులకు ఆత్మ కమిటీ ద్వారా నాణ్యమైన సేవలను అందించు అవకాశం కలగడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఆత్మ కమిటీ ఛైర్మన్‌గా ఎంపికకు సహకరించిన ప్రజా ప్రతినిధులకు, సభ్యులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎడిఏ సిహెచ్‌కెవి చౌదరి, ఏఓ కె.వి.ఎన్.రమేష్ కుమార్, ఆత్మ బిటిఎమ్ డాక్టర్‌బాబు, ఏపిఎమ్ సాయి, ఆత్మ కమిటీ నూతన కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

## డిఎమ్‌హెచ్‌ఓ ఆకస్మిక తనిఖీలు

పిఠాపురం : వాతావరణంలో మార్పులకు అనుణంగా వ్యాప్తి చెందుతున్న వ్యాధులను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని తూర్పుగోదావరి జిల్లా డిఎమ్‌హెచ్‌ఓ డా॥ పి.కె.చంద్రయ్య తెలిపారు. పిఠాపురం సామన్య ప్రభుత్వ అసుపత్రిని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విలేఖరులతో మాట్లాడుతూ ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు కోసం వివరించారు. ఈ యొక్క సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ప్రజలు తగు చర్యలు తీసుకోవాలని, అలాగే మలేరియా, డయేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి అనేక రకాల వ్యాధులు బారిన ప్రజలు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. అలాగే మన పరిసరాలు ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, మనం తినే ఆహార పధార్ధాల పట్ల నిర్లక్ష్యం వహించకూడదని, బయట దొరికే తిండి పదార్థాలు పై ఎటువంటి క్రిమికీటకాలు వాలుతున్నాయో తేలియక పోవడం అయినా వాటిని శుభ్రమైన ప్రదేశాల్లో నిల్వఉంచకపోవడం పై చర్యలు తీసుకుంటున్నా ప్రజలు వాటిని వినియోంగిచుతుండంతో వ్యాధుల బారిన పడుతున్నారు.


వీటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, త్రాగు నీరు కాచీన తరువాత సేవించడం ఆరోగ్యానికి ఎంతో మంచిదని ఆయన సూచించారు. అలాగే ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది అరకొరగా ఉందని ఇక్కడ సిబ్బంది తెలపడంతో దానికి ప్రత్యాన్మయ మార్గాలు త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డా॥ పంతం పద్మశ్రీ, డా॥ బీరా విజయ శేఖర్, ఆసుపత్రి హెడ్‌నర్సు బి.గంగాభవాని, ఆసుపత్రి సిబ్బంది బి.ఎస్.ప్రకాష్, సీనియర్ అసిస్టెంట్ ప్రియ లక్ష్మి పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ నిమజ్జనం

రావులపాలెం: మండలంలో వినాయక నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఏ పని ప్రారంభించినా, ఏ పూజ ప్రారంభించినా ముందుగా పూజించేది గణనాధునినే. ప్రపంచంలో కుటుంబ సమేతంగా నిర్వహించుకునే పండుగ వినాయక చవితి. ఈ వినాయక చవితి పురస్కరించుకొని వినాయక ఆలయాలతోపాటు, వినాయకుని మండపాలు ఏర్పాటు చేసి 10 రోజులపాటు విశేషంగా అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి ఆదివారం భక్తులు వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో బ్యాండు మేళాలతో, డప్పు వాయిద్యాలతో, అనేక వేషధారణలతో, గరగళ్ళతో భక్త జన సందోహం నడుమ బాణా సంచా కాల్పులతో నిమజ్జన కార్యక్రమంలో అత్యంత వైభవంగా పూర్తి చేసారు. మండలంలోని కొమరాజులంక, రావులపాడు, ఈతకోట, పొడగట్లపల్లి, లక్ష్మీపోలవరం, ఊబలంక, దేవరపల్లి, గోపాలపురం వంటి అన్ని గ్రామాల్లో వినాయకుని నిమజ్జనాలు ఎక్కువగా జరగడంతో సిఐ బొక్కాపెద్దిరాజు, ఎస్సై సిహెచ్. విద్యాసాగర్‌లు తమ సిబ్బందితో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. ముఖ్యంగా పొడగట్లపల్లి గ్రామంలో గతంలో గణేష్ నిమజ్జనంలో జరిగిన అవాంచనీయ సంఘటనలు జరిగిన నేపద్యంలో సిఐ బొక్కా పెద్దిరాజు తన సిబ్బంది కృష్ణ, సత్యనారాయణలతో బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా గోదావరి ఒడ్డున నిమజ్జన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# చిత్రభాను

## ఒక్క పాటకి 32 కోట్ల బడ్జెట్టా..!?




ఈ చిత్రంలో రజనీకాంత్ ఐదు గెటప్స్‌లో కనిపిస్తారని ఓ టాక్. వాటిలో రోబో ఒకటి. దీనికోసం రజనీ ఫేస్ మాస్కులు తయారు చేశారు. అదంత ఈజీ కాదు. ఏవేవో పదార్థాలు రజనీ ఫేస్‌కి అప్లై చేసి, అది ఎండిన తర్వాత తీస్తే, వచ్చేదే మాస్క్. దీనికోసం రజనీ నాలుగైదు గంటలు కేటాయించాల్సి వచ్చింది. ఈ సూపర్ స్టార్ వయసు దాదాపు 65. ఈ ఏజ్‌లో అన్నేసి గంటలు కదలకుండా కూర్చోవడం అంటే చిన్న విషయం కాదు. 'లార్డ్ ఆఫ్ ద రింగ్స్', 'ఐరన్ మాన్', 'లైఫ్ ఆఫ్ పై' తదితర హిట్ సిన్మాలకు పని చేసిన హాలీవుడ్ మేకప్ ఆర్టిస్ట్ వాన్స్ హార్ట్‌వెల్ రజనీ- అక్షయ్‌ల స్పెషల్ గెటప్స్‌కి మేకప్ చేశారు. రజనీ ఇంత శ్రమపడ్డారు కదా? ఆయన ఎంత పారితోషికం తీసుకుని ఉంటారు.. అనుకుంటు న్నారా? సినిమా సాధించే లాభాల్లో షేర్ ఇస్తారట. ఆ లెక్క రిలీజ్ తర్వాత తెలుస్తుంది. అది కనీసం కొన్ని పదుల కోట్లలోనే ఉంటుందన్నది చెప్పక్కరలేదు కదా... ఇక విలన్ గా కనిపించనున్న అక్షయ్ కుమార్ మెకప్ కూడా చాలా ఖరీదైనదేనట. సినిమాలో పక్షులని ఇష్టపడతాడట ఈ విలన్ అందుకే పక్షులు పలు రకాలు కదా. ఈ పక్షి ప్రేమికుడి గెటప్‌ని కూడా పలు రకాల పక్షులను తలపించే రీతిలో ప్లాన్ చేశారట. ఉదాహరణకు కనుబొమలు ఓ పక్షిలా, చేతి గోళ్లు మరో పక్షిలా, జుత్తు ఓ పక్షిని పోలినట్లుగా, మీసాలు మరో పక్షిలా... ఇలా అక్షయ్ గెటప్‌ని మౌల్డ్ చేశారు. అక్షయ్ మేకప్‌కి నాలుగైదు గంటలు పట్టేదట. ఒక్కసారి మేకప్ వేశాక 'నో సాలిడ్ ఫుడ్'. 'ఓన్లీ లిక్విడ్స్'. జ్యూసులు, నీళ్లు, పాలు లాంటివి. అందుకే ఎక్కువ గంటలు షూటింగ్ చేసేవారు కాదని సమాచారం. ఇంతకీ అక్షయ్ పారితోషికం ఎంతో తెలుసా? రోజుకి 2 కోట్ల రూపాయలు తీసుకున్నారట. ఈ సినిమాకి ఆయన అక్షరాలా 50 కోట్లకు చెక్కు పుచ్చుకున్నారట. మామూలుగా హిందీలో హీరోగా నటించే సినిమాలకు అక్షయ్ 50 నుంచి 70 కోట్లు తీసుకుంటారని భోగట్టా.

## బాలయ్య 102వ మూవీలో కొత్త బ్యూటీ

'గౌతమీపుత్ర శాతకర్ణి' తో 100 సినిమాలు పూర్తి చేసి మంచి జోస్ మీద ఉన్న బాలకృష్ణ వరుస సినిమాలు చేస్తూ దూసుకెలుతున్నారు. ఆ సినిమా తర్వాత 101వ సినిమాగా పూరితో 'పైసా వసూల్' చేసిన బాలయ్య..... 102వ చిత్ర ప్రముఖ తమిళ దర్శకుడు కె.ఎస్.రవికుమార్ తో చేస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్ర షుటింగ్ హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతోంది. కొన్ని ముఖ్యమైన





సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో మొత్తం ముగ్గురు హీరోయిన్లు ఉంటారని తెలుస్తోంది. ఇప్పటికే నయనతార ఎంపికవ్వగా, తాజాగా 'నటాషా దోషి' అనే మరో బ్యూటీని ఎంపిక చేశారు. బాలయ్య 102లో సెకండ్ హీరోయిన్‌గా 'నటాషా దోషి' ఎంపిక చేసినట్లు చిత్ర యూనిట్ అఫీషియల్ గా ప్రకటించింది. కథానాయికగా నటాషా దోషికి మలయాళంలో మంచి గుర్తింపు ఉది. నటాషా దోషి మళయాలంలో చాలా సినిమాలు చేసింది. 'హైడ్ అండ్ సీక్' .. 'మాంత్రికన్' .. 'నయన' .. 'కాల్ మీ ' .. 'ఫర్ సెల్' వంటి సినిమాలు ఆమెకి మంచి పేరు తెచ్చాయి. బాలకృష్ణ సినిమాతోనే ఆమె తెలుగు తెరకి పరిచయమవుతోంది. త్వరలోనే ఆమె ఈ సినిమా షుటింగులో జాయిన్ కానుంది. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతున్న షుటింగులో బాలయ్యతో పాటు నయనతార కూడా పాల్గొంటోంది. మలయాళ భాషల్లో బిజీగా వున్న నయనతార, ఈ సినిమా కోసం పారితోషికంగా భారీ మొత్తమే తీసుకుందనే టాక్ వినిస్తోంది.

## 'జై లవ కుశ' ఆడియో సాంగ్స్ వచ్చేసాయ్...

### 4 పాటలు అదిరాయ్!

వరుస విజయాలతో దూసుకుపోతోన్న యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరో గా , సోదరుడు కళ్యాణ్ రామ్ నిర్మాణం లో ఎన్టీఆర్ ఆర్ట్స్








పతాకం పై భారీ స్థాయి లో రూపొందుతోన్న చిత్రం 'జై లవ కుశ' . యంగ్ టైగర్ ఎన్టీఆర్ త్రిపాత్రాభినయం చేస్తోన్న ఈ చిత్రానికి ఇప్పటికే మార్కెట్ లో విశేషమైన ఆకర్షణ ఉన్న సంగతి తెలిసినదే. ఈ చిత్రం ఆడియో నేడు(సెప్టెంబర్ 3) డైరెక్ట్ గా మార్కెట్ లో కి విడుదల చేశారు. మొత్తం 4 పాటలు ఉన్నాయి.

దేవిశ్రీ ప్రసాద్ కంపోజ్ చేసిన సంగీతానకి మంచి స్పందన వస్తోంది. ఆడియో సూపర్ హిట్ అవ్వడం ఖాయంగా కనిపిస్తోంది. తొలుత భారీ స్థాయి లో ఆడియో ఫంక్షన్ ను ప్లాన్ చేసినప్పటికీ, భారీ వర్ష సూచన తో పాటు, వినాయక నిమ్మజ్జనం లో పోలీస్ శాఖ నిమగ్నమై ఉండటం తో, అభిమానుల భద్రత కి ప్రాధాన్యం ఇస్తూ, డైరెక్ట్ గా మార్కెట్ లో కి విడుదల చేయాలనే నిర?యం తీసుకున్నట్లు చిత్ర బ ృందం తెలిపింది. నిర్మాత కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ, " సోదరుడు ఎన్టీఆర్ తో , ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకం పై "జై లవ కుశ" చిత్రాన్ని నిర్మించటం ఎంతో ఆనందం గా ఉంది. ఈ చిత్రాన్ని భారీ స్థాయి లో, అత్యుత్తమ సాంకేతిక విలువలతోనిర్మించాం. అభిమానుల భద్రత కి ప్రాధాన్యం ఇస్తూ , ఆడియో ని డైరెక్ట్ గా మార్కెట్ లో కి విడుదల చేస్తున్నాం. కానీ ట్రైలర్ ను మాత్రం అభిమానుల నడుమ సెప్టెంబర్ 10 న హైదరాబాద్ లో విడుదల చేస్తాం " అని అన్నారు.



## సమంత రాఖీ కడతానని బెదిరించింది: నాగ చైతన్య

అక్కినేని యంగ్ హీరో నాగ చైతన్య-సమంత మరో నెల రోజుల్లో భార్యాభర్తలు కాబోతున్న సంగతి తెలిసిందే. అక్టోబర్ 6న గోవాలో వీరి వివాహం జరుగబోతోంది. ప్రస్తుతం నాగ చైతన్య తన తాజా మూవీ 'యుద్ధం శరణం' ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నాడు. సెప్టెంబర్ 8న 'యుద్ధం శరణం' విడుదల కాబోతోంది. ఈ సినిమా రిలీజ్ తర్వాత చైతు పెళ్లికి సంబంధించి వ్యవహారాల్లో మునిగిపోనున్నాడు. సినిమా ప్రమోషన్లో భాగంగా ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న చైతూ సమంత గురించి ఆసక్తికర కామెంట్స్ చేశాడు. 'యుద్ధం శరణం' సినిమాలో మాదిరి రియల్ లైఫ్ లో అంత పెద్ద యుద్ధాలేమీ చేయలేదని..... అయితే స్కూలుకు వెళ్లే రోజుల్లో అమ్మతో, ప్రేమలో ఉన్న సమయంలో సమంతతో చిన్న చిన్న యుద్ధాలు చేయాల్సి వచ్చిందన్నారు. మేము ప్రేమలో ఉన్న సమయంలో.... మన ప్రేమ విషయం మీ ఇంట్లో చెప్పలేదంటే నేను నీకు రాఖీ కట్టేయాల్సి వస్తుందని సమంత తనను బెదిరించేదని చైతు తెలిపారు. ప్రస్తుతం తమ మధ్య ఎలాంటి యుద్ధాల్లేవని, ఇద్దరి మధ్య ప్రతి విషయంలో మంచి అండర్ స్టాండింగ్ ఉంటుందని, అదే తమ మధ్య రిలేషన్ ను ఇంత దూరం తీసుకొచ్చిందని చైతు తెలిపారు.ల యుద్ధం శరణంలో చైతు, లావణ్య త్రిపాఠి హీరో హీరోయిన్లు. శ్రీకాంత్, రావు రమేష్, మురళి శర్మ, రేవతి తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి సమర్పణ: సాయి శివాణి, లైన్ ప్రొడ్యూసర్: కార్తికేయ, కథ: డేవిడ్ ఆర్.నాథన్, మాటలు: అబ్బూరి రవి, స్క్రీన్ ప్లే: డేవిడ్ ఆర్.నాథన్ - అబ్బూరి రవి, కళ: రామక ృష?, సినిమాటోగ్రఫీ: నికేత్ బొమ్మి, సంగీతం: వివేక్ సాగర్, నిర్మాణం: వారాహి చాలనచిత్రం, నిర్మాత: రజని కొర్రపాటి, దర్శకత్వం: క ృష? ఆర్.వి.మారిముత్తు.

## బాహుబలి రికార్డు మటాష్..


దర్శకధీరుడు.. జక్కన్న రాజమౌళికి.. తమిళ స్టార్ అజిత్ ఝలక్ ఇచ్చాడు. ఆ వుడ్ ఈ వుడ్ అని తేడా లేకుండా.. అన్ని వుడ్ లనూ క్లీన్ స్వీప్ చేసిన బాహుబలి సినిమాను మించి కలెక్షన్లు సాధించాడు. రీసెంట్ గా విడుదలైన మోస్ట్ స్టైలిష్ ఎంటర్ టైనర్ వివేగం సినిమాతో.. తన స్టామినా ప్రూవ్ చేసుకున్నాడు... అజిత్. చెన్నైలో బాహుబలి ది బిగినింగ్ స ృష్టించిన రికార్డులను అవలీలగా చెరిపేస్తూ.. అదుతేమైన రికార్డులను తన పేర లిఖించుకున్నాడు. వివేగం సినిమా గత నెల 24న ప్రపంచవ్యాప్తంగా 3 వేల థియేటర్లలో విడుదలైంది. మిశ్రమ రివ్యూలతో సినిమా తేడా కొట్టిందన్న ప్రచారం జరిగింది. కానీ.. ఆ ప్రచారం కొంత కాలమే వినిపించింది. రోజులు గడుస్తున్నాకొద్దీ.. వివేగం మ్యాజిక్ పెరుగుతోంది.

మొదటిరోజే 33 కోట్ల 8 లక్షల రూపాయల వసూళ్లు సాధించిన వివేగం.. అజిత్ కు తమిళ మాస్ జనాల్లో ఉన్న క్రేజ్ ఏ స్థాయిలో ఉందన్నదీ మరోసారి నిరూపించింది.

మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా కలిపి 33 కోట్ల రూపాయల వసూళ్లు సాధించిన వివేగం.. రెండో వారం కూడా.. అదే మ్యాజిక్ ను రిపీట్ చేసింది. కేవలం చెన్నైలోనే.. రెండో వారం మొత్తం కలిపి.. ఏకంగా 8 కోట్ల రూపాయల మొత్తాన్ని కొల్లగొట్టింది. సినిమాపై అభిమానుల ఆదరణ ఏ మాత్రం తగ్గలేని ఈ వసూళ్లతో స్పష్టంగా తెలిసిపోతోంది. క్రేజ్ ఇలాగే కొనసాగితే.. అంచనాలకు మించి.. వసూళ్లు జరిగే అవకాశం ఉందని ట్రేడ్ అనలిస్టులు చెబుతున్నారు.


జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత.. విడుదలైన సినిమాలు.. వంద కోట్ల వసూళ్లు సాధించడం కష్టంగా మారింది. అటువంటి పరిస్థితుల్లో కూడా.. వివేగం సినిమా.. వంద కోట్ల రూపాయలు కొల్లగొట్టి.. అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ తో సినిమా ప్రదర్శన భారంగా మారుతున్న పరిస్థితుల్లో కూడా.. ఇంత మొత్తం వసూలు కావడం వండర్ అని.. అందరితో అనిపిస్తోంది.





# సాంప్రదాయాలకు పెద్దపీట

### ఘనంగా చవితి సంబరాలు .. సాంప్రదాయబద్దంగా పూజలు
### 5 వేల మందికి అన్నసమారాధన చేసిన .. డా. సత్యవతి విష్ణుమూర్తి



నృత్య ప్రదర్శనలు చేసిన చిన్నారులతో డాక్టర్ విష్ణుమూర్తి, సత్యవతి

అనకాపల్లి: పాశ్చాత్య పోకడాలకు పోతున్న నేటి తరంలో భారతీయ సాంస్కృతి సాంప్రదాయా లకు పెద్దపీట వేస్తు ఆధ్యాత్మికత ఉట్టిపడేలా కార్యాక్రమాలు నిర్వహి స్తూ అందరి మన్ననలు అందుకోవడంలో డాక్టర్ కాండ్రేగుల సత్యవతి విష్ణుమూర్తి, దంపతులు ముందువరసలో ఉన్నారు. నేటి తరానికి ఈ దంపతులు ఆదర్శంగా నిలుస్తున్నారు. అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ తనదైన శైలితో ప్రత్యేకతను చాటుకున్నారు. ఒకటనికాదు అన్ని ఉత్సవాలను సాంప్రదాయ బద్దంగా నిర్ణయించడం పరిపాటిగా మార్చారు. వినాయక చవితి ఉత్సవాలే అందుకు నిదర్శనం. నవరాత్రి ఉత్సవాలలో బాగంగా ప్రముఖ సంగీత విద్యాంసులతో కచేరీలు నిర్వహించారు. నిత్యం సాంప్రదాయబద్దంగా పూజలు నిర్వహిస్తున్నారు. సోమవారం సుమారు 5 వేల మంధికి అన్నసమారాధన ఏర్పాటు చేశారు. సన్నాయి వంటి పూరాతన వాయిద్యాల మద్య, అంగరంగవైభవంగా, వినాయక విగ్రహాన్ని, నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైద్య వృత్తిలో ఉన్నానని, తెలుగుదేశం పార్టీలో కీలకబాధ్యతలు నిర్వహిస్తున్నామని, అహంకారం లేకుండా, వేద పండితుల సూచనల మేరకు, చవితి ఉత్సవాలు నిర్వహించారు.



అన్నసమారాధన కార్యక్రమంలో డాక్టర్ సత్యవతి

ఇంతేకాకుండా, వారు నిర్వహిస్తున్న వివేకానంద ఛారిటబుల్స్ ట్రస్ట్ హాలులో భక్తి గీతాలాపన, వంటి పలు ఆధ్యాత్మిక బావాల నేపద్యం కలిగిన పోటీలను, విద్యార్థులకు నిర్వహించారు.

ఒకటని కాదు, ఏడాది పొడుగున, దసరా శరన్నావరాత్రి ఉత్సవాలు, సంక్రాంతి సంబరాలు, ఉగాది, సమ్మేళనాలు, దీపావళి ప్రత్యేకతలు, జ్ఞాపకం వచ్చేలాగా తన శైలిలో కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా మారింది.

### ప్రజల భాగస్వామ్యం -సహకారంతోనే
# స్వచ్ఛ విశాఖ సాకారం

- తడి-పొడి చెత్త విభజన ప్రతి ఇంటిలో నిర్వహించాలి
- తడి చెత్తను పచ్చ బుట్టలో - పొడి చెత్తను నీలం బుట్టలో వేయాలి
- ఇంటింటి నుండి చెత్త సేకరణకు వచ్చే కార్మికులకు అందజేయాలి
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: ప్రజల భాగస్వామ్యం - సహకారం తోనే స్వచ్ఛ విశాఖ సాకార మవుతుందని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పిలుపు నిచ్చారు. యం.వి.పి సెక్టర్- ఒకటి పార్కులో స్వచ్ఛ అంబాసిడర్ల సమావేశం, స్వచ్ఛతర్యాలీ, ఇంటి వద్ద కంపోస్ట్ తయారీ అంశాలపై సోమవారం ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా సోర్స్ సెగ్రిగేషన్ తడి-పొడి చెత్త విభజన కోసం రెండు బుట్టలను వినియోగించాలని అందుకు ప్రతీ గృహంలోని మహిళ దోహద పడాలని కోరారు. కార్యక్రమానికి ప్రధమ ఆసుపత్రి యం.డి డా.విస్వేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి శనివారం స్వచ్ఛ అంబాసిడర్లు సమావేశమై నిర్వహించిన కార్య క్రమాలకు కార్యాచరణ రూపొందించు కోవాలని సూచించారు. అనంతరం ఇంటివద్ద కంపోస్ట్ తయారీని ఉషా గజపతి సోదా హరణంగా ప్రద ర్శించి వివరించారు.

స్వచ్ఛ భారత్ అంబాసిడర్ల అసోసియేషన్ కోఆర్డినేటర్ ప్రొ.బాలమోహన్‌దాస్ స్వచ్ఛ సర్వేక్షణ్ లో ప్రధమస్దానం లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వ హించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డా.విశ్వేశ్వరరావు, డా.ఆదినారా యణ, విజయ కుమార్, ప్రొఫెసర్ జి.యస్.యన్ రాజు. పి.ఎల్.కె మూర్తి, వి.వి.రమణమూర్తి, షిరీన్ రెహమాన్, ఉదయ్ షిర్మాణి, సి.యం.ఓ.హెచ్ డా.ఏ. హేమంత్, జోనల్ కమిషనర్ పి. నల్లనయ్య, జి.జె వల్సరాజు, ఉదయ్ షిర్మాణి, ఏ.యం.ఓ.హెచ్ డా.లక్ష్మితులసి, ఇ.ఇ వెంకటి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మళ్లీ గోపీ గూటికి సైనా!



హైదరాబాద్: షట్లర్ సైనా నెహ్వాల్ మళ్లీ తన సొంత గూటికి తిరిగొచ్చింది. సరిగ్గా మూడేళ్ల కిందట గోపీచంద్‌ను కాదని బెంగళూరు వెళ్లిన సైనా ఇప్పుడు మళ్లీ గోపీ అకాడమీలో ప్రాక్టీస్ మొదలుపెట్టింది. గత వారం వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో గోపీతో మాట్లాడుతూ కనిపించింది సైనా.

### శాసనమండలి ఛైర్మెన్‌గా
# ఫరూక్ నియామకం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఛైర్మెన్‌గా ఎన్ఎండి ఫరూక్‌ను నియమిస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో మాజీ మంత్రి ఫరూక్‌కు ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టారు. అయితే ముస్లింలకే శాసనమండలి ఛైర్మెన్ పదవిని కూడ కట్టబెట్ట నున్నట్టు ఆయన ప్రకటించారు. ఈ హామీ మేరకు శాసన మండలి ఛైర్మెన్ పదవి ఫరూక్‌కు దక్కింది. గతంలో శాసనమండలి ఛైర్మెన్ పదవిని శిల్పా చక్రపాణిరెడ్డికి ఇస్తానని చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. అయితే శిల్పా మోహన్‌రెడ్డి టిడిపిని వీడారు. దీంతో నంద్యాల ఉప ఎన్నిక ఫరూక్‌కు కలిసివచ్చింది. ఎన్నికల్లో ముస్లిం ఓట్లు గెలుపు ఓటములపై ప్రభావం చూపనున్నాయి. దీంతో చంద్రబాబు నాయుడు ఫరూక్‌కు ఎమ్మెల్సీ పదవితో పాటు శాసనమండలి ఛైర్మెన్ పదవిని కట్టబెట్టారు.

### ఘనంగా ఏయూ వీసీ
# నాగేశ్వర రావు జన్మదినం

### శుభాకాంక్షలు తెలిపిన ఆచార్యులు, సిబ్బంది



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఏయూ ఉపకులపతి ఆచార్య జి.నాగేశ్వరరావు జన్మదినం సోమవారం ఘనంగా జరిగింది. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు వీసీ నివాసంలో కలసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వీసీ నాగేశ్వర రావును వర్సిటీ కార్యాలయంలో పలువులు ఆచార్యులు, సిబ్బంది కలసి అభినందనలు తెలియజేశారు. దీనితో ఉదయం నుంచి వర్సిటీలో సందడి వాతావరణం నెలకొంది.

# హెరిటేజ్ కట్టడాలను పునరుద్ధరించాలి



విశాఖపట్నం: విశాఖనగరంలో హెరిటేజ్ కట్టడాలను పునరుద్ధరించడానికి గుర్తించినట్లు జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో సోమవారం ఆయన హెరిటేజ్ పై స్టేక్ హెూల్డర్స్‌తో వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భమగా మాట్లాడుతూ మొత్తం 10 కట్టడాలను గుర్తించారని, ముఖ్యంగా రెండు భవనాలను హెరిటేజ్ క్రింద అభివృద్ధి చేయడానికి కార్యాచరణ రూపొందించినట్లు వివరించారు. పనుల నిర్వహణకు సాంకేతిక నిపుణులు అవసరమని అందువలనే జాప్యం జరుగుతోందని వెల్లడించారు. అహమ్మదాబాద్ హెరిటేజ్ సిటీ అభివృద్ధి గురించి దేబాషిష్ నాయక్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. హెరిటేజ్ సిటీగా యునెస్కో అహమ్మదాబాద్‌ను గుర్తించడం వెనుక చేసిన కృషి గురించి వివరించారు. స్మార్ట్ సిటీ సాంకేతిక సంచాలకులు విశాల్ కుంద్రా విశాఖ నగర హెరిటేజ్ అభివృద్ధికి తీసుకొంటున్నచర్యల గురించి వివరించారు. త్వరలో పూర్తి నివేదిక రూపొందించి కార్యాచరణ నిర్వహించడానికి చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఏపిటిడిసి ప్రాంతీయ సంచాలకులు శ్రీరాములు నాయుడు, ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్ సహాయ సంచాలకులు చిట్టి బాబు, హట్టంగడి, ఇ.ఇ సుధాకర్, ఇంటాక్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బెంగళూరులో భారీ వర్షాలు

బెంగళూరు: బెంగళూరులో భారీ వర్షాలు పడ్డాయి. పలు ప్రాంతాల్లో వర్షం నీరు ఇళ్లలోకి వెళ్లడంతో ప్రజలు జాగారం చేశారు. ఎడతెరిపి లేకుండా గత మూడు రోజుల నుంచి రాత్రి పూట బెంగళూరు నగరంలో కుండపోత వర్షం కురుస్తోంది. బెంగళూరు భారీ వర్షాలు గ్యాలరీ బెంగళూరు లోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. సిల్క్ బోర్డు జంక్షలోని రోడ్లలో నాలుగు అడుగుల ఎత్తులో నీరు చేరుకోవడంతో వాహనచోదకులు, ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. గూరగుంటపాళ్య, కురబరహళ్ళి, బనశంకరి, కంగేరి, జయనగర, జేపీ నగర, టిన్ ఫ్యాక్టరీ, కేఆర్ పురం, హెబ్బాళ, యలహంక తదితర ప్రాంతాలు జలమయం అయ్యాయి. పలు ప్రాంతాల్లో వర్షం నీరు డ్రైనేజ్‌ల నుంచి రోడ్ల మీదకు రావడంతో నిర్లక్షంగా వ్యవహరిస్తున్న బీబీఎంపీ అధికారుల మీద ప్రజలు మండిపడు తున్నారు. పలు ప్రాంతాల్లో డ్రైనేజ్‌లు పూర్తిగా మూసివేయడంతో వర్షం నీరు రోడ్ల మీద నిలిచి పోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.








VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com